https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737



డీకే సారథ్యంలో

చాటింపు

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 35 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ బుధవారం,నవంబర్,4, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-

ట్రంప్‌కు అగ్నిపరీక్ష..

అమెరికాలో మొదలైన మధ్యంతర ఎన్నికల పోలింగ్

గెలిస్తే ట్రంప్ నిర్ణయాలను అడ్డుకుంటామంటున్న డెమోక్రాట్లు

భారత కాలమానం ప్రకారం బుధవారం ఉదయం నుంచి ఫలితాల వెల్లడి

వాషింగ్టన్,నవంబర్,03 :అమెరికా రాజకీయ భవిష్యత్తును నిర్దేశించనున్న కీలకమైన మధ్యంతర ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (రిపబ్లికన్ పార్టీ) రెండేళ్ల పాలనకు ప్రజా తీర్పుగా భావిస్తున్న ఈ ఎన్నికల ప్రక్రియ మంగళవారం ఉదయం (అమెరికా కాలమానం ప్రకారం) మొదలైంది. న్యూయార్క్, న్యూజెర్సీ, వర్జీనియా, కనెక్టికట్ సహా పలు తూర్పు తీర రాష్ట్రాల్లో స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6 గంటలకు పోలింగ్ మొదలవగా, ఓటు వేసేందుకు ప్రజలు ఉదయాన్నే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఈ ఎన్నికల్లో ప్రతినిధుల సభలోని మొత్తం 435 స్థానాలతో పాటు, సెనెట్‌లోని 100 స్థానాలకు గాను 35 సీట్లకు పోలింగ్ జరుగుతోంది. వీటితో పాటు 36 రాష్ట్రాల గవర్నర్ పదవులకు కూడా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా సుమారు 21 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రికార్డు స్థాయిలో ఇప్పటికే 5.9 కోట్ల మంది ముందస్తు ఓటింగ్ లేదా మెయిల్-ఇన్ బ్యాలెట్ల ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ఈ ఎన్నికలపై ప్రజల్లో ఉన్న ఆసక్తిని తెలియజేస్తోంది. అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో, ఆయన పాలనకు ఈ ఎన్నికలను ఒక రెఫరెండంగా పరిగణిస్తున్నారు. ద్రవ్యోల్బణం, పెరుగుతున్న జీవన వ్యయం, సరిహద్దు భద్రత, అక్రమ వలసలు, వాణిజ్య సుంకాల వంటి అంశాలు ఓటర్లను ప్రధానంగా ప్రభావితం చేస్తున్నాయి. అత్యధిక సర్వేల ప్రకారం ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లకే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంచనాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్‌లోని రెండు సభల్లో (ప్రతినిధుల సభ, సెనెట్) రిపబ్లికన్లకు స్వల్ప మెజార్టీ ఉంది. ఈ ఎన్నికల్లో



డెమోక్రాట్లు కనీసం ఒక్క సభలోనైనా ఆధిపత్యం సాధిస్తే, అధ్యక్షుడు ట్రంప్ విధానపరమైన నిర్ణయాలకు, చట్టాల ఆమోదానికి అడ్డంకులు సృష్టించే అవకాశం లభిస్తుంది. అయితే, డెమోక్రాట్లు గెలిస్తే, వారు ప్రతిపాదించే ప్రతి బిల్లును తన వీటో అధికారంతో అడ్డుకుంటానని ట్రంప్ ఇప్పటికే స్పష్టం చేశారు. టెక్సాస్, మిచిగాన్, ఐయోవా వంటి కీలక రాష్ట్రాల్లో సెనెట్ స్థానాలకు తీవ్రమైన పోటీ నెలకొంది. పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. భారత కాలమానం ప్రకారం బుధవారం (నవంబరు 4) తెల్లవారుజాము 5.30 గంటల నుంచి ప్రాథమిక ఫలితాలు వెలువడనున్నాయి. అయితే, భారీ సంఖ్యలో ఉన్న మెయిల్-ఇన్ బ్యాలెట్ల లెక్కింపు కారణంగా తుది ఫలితాలపై పూర్తి స్పష్టత రావడానికి కొన్ని రోజుల సమయం పట్టవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

శవాలు ఓట్లేస్తాయా..

చనిపోయిన వారి ఓట్లు తొలగించడం తప్పా

-బంగ్లాదేశ్ చొరబాటుదారుల కోసమే కాంగ్రెస్ కుట్రలు

నిర్మల్ బీజేపీ మహాపాదయాత్రలో జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కాంగ్రెస్ :బండి

నిర్మల్,నవంబర్ 3: చనిపోయిన వారి ఓట్లు తొలగించడం తప్పు ఎలా అవుతుంది..? శవాలు వచ్చి ఓట్లేస్తాయా అని భారతీయ జనతా పార్టీ ఆగ్రనేతలు ప్రశ్నించారు. బంగ్లాదేశ్ చొరబాటుదారుల కోసమే కాంగ్రెస్ కుట్ర చేస్తున్నదని ఇందులో భాగంగానే అక్రమ ఓట్లను తొలగించకుండా అడ్డుకుంటున్నదని ధ్వజమెత్తారు నిర్మల్ జిల్లా కేంద్రంలో బిజెపి మహాపాదయాత్రలో భాగంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని శాంతినగర్ చౌరస్తా నుంచి వివేకానంద చౌక్ దాకా పాదయాత్ర నిర్వహించారు అనంతరం అక్కడ జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ పార్టీ అపహాస్యం చేస్తున్నవని ఆరోపించారు. బంగ్లా చొరబాటుదారుల కోసమే ఓట్ల రద్దు పేరుతో కొత్త నాటకం ఆడుతున్నారని ఆరోపించారు వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తలకిందులు జపం చేసిన దేశంలో బిజెపితో సరితూగదన్నారు. అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో కొనసాగే నైతిక అర్హత కోల్పోయిందని ఆరోపించారు. బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి బలమైన శక్తిగా ఎదిగిందని చెప్పారు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పూర్తిగా విఫలం



అయ్యారని ఆరోపించారు ప్రజా సంక్షేమాన్ని వదిలేసి ముఖ్యమంత్రి ఆయన కేబినెట్ మంత్రులు ఢిల్లీకి సంచులు మోసే పనిలో ఉన్నారని ఫైర్ అయ్యారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో కేసీఆర్ ను ఆయన పార్టీని బొందపెట్టిన తెలంగాణ ప్రజలు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అదేవిధంగా బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు ఆ రెండు పార్టీల పని తెలంగాణలో ముగిసిందని వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఇంచార్జి రేఖా శర్మ ఎంపీలు ధర్మపురి అరవింద్, నగేష్, ఎమ్మెల్యేలు రామారావు పటేల్ పాయల్ శంకర్ పాల్వాయి హరీష్ బాబు రాకేష్ రెడ్డి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ ఉ మ్మడి ఆదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ జిల్లాలకు చెందిన బిజెపి ముఖ్య నేతలు హాజరయ్యారు.

‘దమ్మీకలు ఇస్తే భయపడేవాళ్లం కాదు’..

అమిత్ షాకు మంత్రి అడ్లూరి కౌంటర్!



హైదరాబాద్,నవంబర్,03 :కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తప్పులు చేస్తే కేంద్ర హోంశాఖ చేతిలో ఉన్న అధికారాలతో వాటిని బయటపెట్టాలని సవాల్ విసిరారు. జనాలను పోగేసి దమ్మీలు ఇస్తే భయపడేవాళ్లు ఇక్కడ ఎవరూ లేరని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ పేరు చెబితే బీజేపీ ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. బడుగు, బలహీన వర్గాలు కాంగ్రెస్‌కు అండగా ఉన్నందునే వారి ఓట్లను తొలగించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను బీజేపీ ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి నిజాయతీ ఉంటే ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని అడ్లూరి డిమాండ్ చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని వివిధ పార్టీలు కోరుతున్నా కేంద్రం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న ఉద్దేశమేంటని నిలదీశారు. రాజ్యాంగం ద్వారా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రజలకు కల్పించిన ఓటు హక్కును హరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా వెనుక అదానీ, అంబానీ ఉన్నారని మంత్రి ఆరోపించారు. దేశ సంపదను ఆ ఇద్దరు పారిశ్రామికవేత్తల చేతుల్లో పెడుతున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు, ఎన్నికల ప్రక్రియపై బీజేపీని లక్ష్యంగా చేసుకుని అడ్లూరి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

రూ.21,800 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ప్రధాని మోదీ



పుణె, నవంబర్ 3 : మహారాష్ట్రలోని పుణె మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన రూ.21,800 కోట్ల విలువైన పనులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. పుణె మెట్రో మూడో లైన్ (పింక్ లైన్)ను మోదీ ఇవాళ (మంగళవారం) వర్చువల్‌గా ప్రారంభించారు. దాదాపు 23 కిలోమీటర్ల పొడవైన ఈ మెట్రో మార్గం ద్వారా నగరంలోని ప్రముఖ ఐటీ హబ్ హింజేవాడి నుంచి శివాజీనగర్ వరకు మెట్రో కనెక్టివిటీ అందుబాటులోకి రానుంది. రూ.8,300 కోట్లకు పైగా వ్యయంతో దీనిని నిర్మించారు. కాగా, మాన్ నుంచి డిస్ట్రిక్ట్ కోర్టు మెట్రో స్టేషన్ వరకు ఈ కారిడార్ విస్తరించి ఉంది. ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు, నిత్యం కార్యాలయాలకు వెళ్లే ప్రయాణికులకు ఉపయోగపడనుంది. అలాగే, రోడ్డు మార్గంలో ప్రయాణించే వారిపై ఒత్తిడి తగ్గించడంతో పాటు ట్రాఫిక్ రద్దీ, వాహన కాలుష్యాన్ని తగ్గించేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ మెట్రో లైన్‌లో మరో ప్రత్యేకత కూడా ఉంది. రైళ్లను పూర్తిగా మహిళా రైలు ఆపరేటర్లే నిర్వహించనున్నారు. ఈ మార్గానికి అవసరమైన విద్యుత్‌లో సుమారు 30 శాతాన్ని సౌర విద్యుత్ ద్వారా సమకూర్చాలని ప్రణాళిక రూపొందించారు. ఇదే కార్యక్రమంలో పుణె మెట్రో రెండో దశ విస్తరణ పనులకూ ప్రధాని శంకుస్థాపన చేశారు. సుమారు రూ.13,500 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు కొత్త మెట్రో కారిడార్లను నిర్మించనున్నారు. ఇందులో 2కా, 2దీ, 4, 4కా మార్గాలు ఉన్నాయి.ఈ విస్తరణలో భాగంగా వనాజ్ నుంచి చాందినీ చౌక్, రామ్‌వాడి నుంచి విత్తల్‌వాడి, ఖరాడి నుంచి ఖడక్‌వాస్లా, నాల్స్‌టాప్ నుంచి మాణిక్‌బాగ్ ప్రాంతాలను మెట్రోతో అనుసంధానించనున్నారు. దీంతో ఖరాడి, మగర్‌పట్టా, హడప్సర్, స్వార్గేట్, వార్జే, పుణె కంటోన్మెంట్ వంటి ప్రాంతాలకు మెట్రో సేవలు విస్తరించే అవకాశం ఉంది. కొత్త మార్గాలను ఇప్పటికే ఉన్న మెట్రో నెట్‌వర్క్‌తో పాటు అంతర్‌నగర బస్సు సేవలకు అనుసంధానించనున్నారు.

కుప్పంలో టీడీపీ క్లీన్ స్వీప్.. వైసీపీకి సున్నా

అమరావతి,నవంబర్,03 :ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి విజయాల బాటలో పయనిస్తోంది. ముఖ్యంగా, చిత్తూరు జిల్లా కుప్పం మున్సిపాలిటీలో టీడీపీ అభ్యర్థులు అఖండ విజయం సాధించారు. మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 32 వార్డులను కైవసం చేసుకుని క్లీన్ స్వీప్ చేశారు. ఈ ఎన్నికల్లో వైసీపీకి ఒక్క సీటు కూడా దక్కలేదు. కనీసం ఖాతా కూడా తెరవకపోవడంతో ఆ పార్టీకి కుప్పంలో తీవ్ర నిరాశ ఎదురైంది. కుప్పం ఫలితం టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. కుప్పంలో టీడీపీ సాధించిన ఈ ఘన విజయంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు. ఫలితాలు



వెలువడిన వెంటనే పలుచోట్ల బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

వేర్పాటువాదుల్లా రాహుల్ గాంధీ వైఖరి.. -

‘మోడీకి విదేశీ సాయం’ ఆరోపణలపై కేంద్ర మంత్రి రిజిజు ఫైర్



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విదేశీ శక్తుల సహాయంతోనే అధికారంలోకి వచ్చారంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలను చూస్తుంటే ఇస్లామిక్ ఛాందసవాదులు లౌకికవాదం గురించి మాట్లాడినట్టు, వేర్పాటువాదులు భారత జాతీయ జెండాను పట్టుకున్నట్టు, రాచకవాదులు రాజ్యాంగ పుస్తకాన్ని ప్రదర్శించినట్టు ఉందని విమర్శించారు. విదేశీ సహాయం ఎవరికి అందిందనే అంశంపై బహిరంగ చర్చకు రావలసిందిగా రాహుల్ గాంధీ విసిరిన సవాల్‌ను రిజిజు కొట్టిపారేశారు. ఉన్నత స్థాయి చర్చలు పరిణతి చెందిన వ్యక్తుల మధ్య జరుగుతాయని అన్నారు. రాహుల్ గాంధీ దేశ వ్యతిరేక శక్తుల అజెండాను ప్రచారం చేస్తున్నారని, అలాంటి వ్యక్తి ఇతరులపై విదేశీ సాయం ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.

భారతీయ విద్యార్థులకు బ్రిటన్ బంపరాఫర్..

అర్హత ఉంటే రెండేళ్ల గ్రాడ్యుయేట్ వీసా

న్యూఢిల్లీ,నవంబర్,03 :బ్రిటన్‌లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే భారతీయ విద్యార్థులకు ఊరటనిచ్చే ప్రకటన వెలువడింది. ఎంపిక చేసిన అర్హత కలిగిన యూనివర్సిటీల్లో చదువు పూర్తి చేసిన అంతర్జాతీయ విద్యార్థులకు గ్రాడ్యుయేట్ వీసా గడువును రెండేళ్లకు పెంచనున్నట్లు యూకే ప్రభుత్వం ప్రకటించింది. యూనివర్సిటీల నిబంధనల పాటింపు రికార్డు మెరుగ్గా ఉండటంతో పాటు, అక్కడ చదివిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఆశాజనకంగా ఉన్నాయనే ప్రమాణాల ఆధారంగా ఈ అర్హతను నిర్ణయించనున్నారు. ఈ వివరాలను యూకే ప్రభుత్వం బడ్జెట్ పత్రంలో వెల్లడించింది. 2027 జనవరి 1 నుంచి బ్రిటన్‌లో బ్యాచిలర్స్, మాస్టర్స్ డిగ్రీలు పూర్తి చేసిన సాధారణ అంతర్జాతీయ విద్యార్థులకు గ్రాడ్యుయేట్ వీసా గడువు రెండేళ్ల నుంచి 18 నెలలకు తగ్గనుంది. అయితే వలస నిబంధనలను పక్కాగా పాటించే, తమ విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించే యూనివర్సిటీల్లో చదువు పూర్తి చేసినవారికి మాత్రం రెండేళ్ల వీసా ఇవ్వాలని బ్రిటన్ ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. దీంతో యూనివర్సిటీ అర్హతను బట్టి చదువు తర్వాత బ్రిటన్‌లో ఉండే గడువు మారనుంది. చదువు పూర్తయిన తర్వాత బ్రిటన్‌లోనే ఉండి ఉద్యోగ అనుభవం సంపాదించాలనుకునే భారతీయ విద్యార్థులకు ఈ నిర్ణయం ఉపయోగపడనుంది. అంతర్జాతీయ విద్యార్థులను ఆకర్షించడంలో చదువు తర్వాత పని చేసే అవకాశం కీలకంగా మారిందని విద్యారంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇకపై యూనివర్సిటీ ఎంపికలో



ర్యాంకింగ్స్‌తో పాటు ఆ సంస్థ నిబంధనల పాటింపు, విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించడంలో దాని పనితీరును కూడా పరిశీలించాల్సి ఉంటుందని సూచిస్తున్నారు. మరోవైపు, ప్రపంచంలోని టాప్ 150 యూనివర్సిటీల్లో అర్హత కలిగిన డిగ్రీలు పొందిన వారికి వర్తించే హై పొటెన్షియల్ ఇండివిడ్యువల్ వీసా పరిధిని కూడా బ్రిటన్ విస్తరించింది. ఈ పథకం కింద వీసాల సంఖ్యను కూడా పెంచనుంది. అయితే రెండేళ్ల గ్రాడ్యుయేట్ వీసాకు సంబంధించి ‘హై కాంప్లయన్స్ యూనివర్సిటీ’, ‘మెరుగైన ఉద్యోగ ఫలితాలు’ వంటి అర్హతలను ఎలా నిర్ణయిస్తారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ నిబంధనలు పారదర్శకంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

జర్నలిస్టుల ఇళ్ళస్థలాల పై జాప్యం తగదు

టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య





(డీకే చాటింపు,హైదరాబాద్): ఇళ్ళస్థలాల కోసం పద్దెనిమిదేళ్ళుగా ఎదురు చూస్తున్న జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యులు తమకు ఇకనైనా ప్రభుత్వం ఇళ్ళస్థలాలిచ్చి న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం ఇందిరాపార్కు వద్ద ధర్నా చేశారు. జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో సొసైటీ సభ్యులతో పాటు పలువురు జర్నలిస్టు సంఘాల నాయకులు, సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు. ఈ ధర్నాలో పలువురు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం జాప్యం చేయడం సరైంది కాదని అన్నారు. 18 ఏళ్ళ క్రితం జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి పేట్ బషీరాబాద్, నిజాంపేట్ లలో కేటాయించి స్థలాలను ఆ సొసైటీ సభ్యులకు ఇవ్వకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం అన్యాయమని ధ్వజమెత్తారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ స్థలాలు కేటాయించేలా ప్రత్యేక జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా, జర్నలిస్టులకిచ్చిన ఇళ్ల స్థలాల హామీని అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. 18 ఏళ్ల క్రితం ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు చెల్లించి ఇళ్ల స్థలాల కోసం ఇంతకాలం ఎదురుచూస్తున్న జేఎన్‌జే హౌసింగ్ సొసైటీ సభ్యులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిజాం పేటలో సర్వే నంబర్ 332లో 32 ఎకరాలు, పేట్ బషీరాబాద్ సర్వే నెంబర్ 25/2 లో 38 ఎకరాల భూమి కేటాయించారని, ఈ భూమిని ఇప్పుడు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జర్నలిస్టుల ఆశలపై నీళ్లు చల్లడమేనని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, అంతేకాకుండా అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పలుమార్లు హామీలిచ్చారని వారు గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు (జీవో) జారీ చేసి జేఎన్ జే సొసైటీ సభ్యులకు, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సొసైటీ సభ్యులు రమణారావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో పాల్గొన్న సభ్యులు తమకు పేట్ బషీరాబాద్, నిజాంపేట స్థలాలనే ఇవ్వాలని కోరుతూ తీర్మానం చేశారు. సీనియర్ పాత్రికేయులు ఎంవీఆర్ శాస్త్రి, జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గోపరాజు, టీఆర్ ఎస్ మీడియా విభాగం అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, జేఎన్ జే సొసైటీ నాయకులు అశోక్ రెడ్డి, శ్రీనివాసరావు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, కో-కన్వీనర్లు ఎం. రవికుమార్, బ్రహ్మం పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ "సావల్కర్"కు షిర్డీలో సన్మానం

మాహులీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

దేశ వ్యాప్తంగా32 మంది జర్నలిస్టులకు సన్మానం



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 3(డీకే చాటింపు): నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండల కేంద్రంలోని ఘన్ పూర్ నకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ సావల్కర్ శ్రీధర్ రావు కు షిర్డీలో బుధవారం సన్మానం జరిగింది. "మాహులి హెల్ప్ ఫౌండేషన్ -2026" ఉత్తమ జర్నలిస్టుగా ఎంపిక చేసి సత్కరించిం ది.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫద్నవీస్ కార్యాలయం అధికారిణి మంజూష కులకర్ణి, మాహులి ఫౌండేషన్ అధ్యక్షులు సురేష్ ములే, కార్య ధ్యక్షులు సరళ శేష్, కోపర్గావ్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మకరంద్, సకాల్ పత్రిక సంపాదకులు సతీష్, వనితలు "సావల్కర్" తో పాటు వివిధ విభాగాలలోని మరో 32 మందిని సన్మా నించారు.సాక్షాత్తు సాయిబాబా కొలువైన షిర్డీ నగరంలో తమను సత్కరించడం పట్ల అవార్డు గ్రహీతలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఫౌండేషన్ ముఖ్యులు సురేష్ మూలే, సరళ శేష్, జ్ఞానేశ్వరి మూలే, హేమంత్ వైద్య, ధనంజయ్ గవాలే, ఇతర బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సావల్కర్ జర్నలిస్ట్ ప్రస్థానం నిజామాబాద్ కేంద్రంగా వెలువడే "పొద్దు" దినపత్రిక ద్వారా 1989లో ప్రారంభమైంది. ప్రస్తుత వి6 , వెలుగు పత్రిక ప్రధాన సంపాదకులు, సీఈఓ రవి అంకం అప్పట్లో "పొద్దు" కో- ఆర్డినేటర్ గా వున్నారు. ఆయన ప్రోద్బలంతోనే జర్నలిస్ట్ గా తొలి అడుగు వేసానని, పత్రిక సంపాదకులు బైస రామదాసు ఈ రంగానికి సంబంధించి తనచే ఓనమాలు దిద్దించారని, వీరిద్దరికీ సదా రుణపడి ఉంటా ననిఆయనఅన్నారు. తరువాతి కాలంలో నిజామాబాద్ జిల్లాలో ఆంధ్రప్రభ , ఆంధ్ర జ్యోతి, వార్త ,కబురు , నమస్తే తెలంగాణ , హైదరాబాద్ మిర్రర్ పత్రికల్లో మండల, నియోజకవర్గం, స్టాఫ్ రిపోర్టర్ గా పని చేశారు. 2014 లో సావల్కర్ కుటుంబం నిజాంపేట్ (హైదరాబాద్) కు మకాం మార్చింది.తన చిరకాలమిత్రుడు ,సీనియర్ జర్నలిస్ట్ పటేల్ మధు సూదన్ రెడ్డి సహకారంతో శ్రీధర్ రావు "మెట్రో ఈవినింగ్స్" దినపత్రిక లో సీనియర్ జనలిస్ట్ గా చేరారు. పత్రిక సీఎండి, ప్రధాన సంపాదకులు దేవరకొండ కాళిదాస్ ద్వారా మరింత తర్ఫీదు పొందారు. ఆయా పత్రికల్లో పని చేసిన సందర్భంలో తననుప్రోత్సహిస్తూ సహకరించిన ఎడిషన్, డెస్క్ ముఖ్యులు, సీనియర్ జర్నలిస్టులకు సావల్కర్ కృతజ్ఞతలు తెలిపారు. 1997లో నిజామాబాద్ లోని భగత్ సింగ్ యువజన సంఘం సావల్కర్ కు జిల్లా స్థాయిలో " ఉత్తమ పరిశోధనాత్మక జర్నలిస్ట్ గా ఎంపిక చేసి అవార్డు తో పాటు నగదు ప్రధానం చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాలలో భాగంగా డిచ్ పల్లి మండల స్థాయిలో ఉత్తమ విలేఖరి గా సన్మానించింది . అలాగే లయన్స్, రోటరీ క్లబ్, పీఆర్టీయా, గ్రామాభ్యు దయ మండలి చే ఆయా సందర్భాలలో శ్రీధర్ రావు సన్మానం పొందారు.37 సంవత్సరాలుగా జర్నలిస్టుల సేవలు చేయడం గొప్ప విషయం అని చిన్ననాటి మిత్రులు తాటి సత్యనారాయణ, కోటగిరి మురళి, గంగాధర్ రావు ,తాటి అశోక్ ,తాటి వీరేశం, బావ విలాస్ రావు తదితరులు అభినందనలు తెలియజేశారు.

డిసెంబర్15 నుంచి ఆశాల నిరవధిక సమ్మె

--ఆశాలకు కనీస ఫిక్స్డ్ వేతనం రూ.18 వేలు అమలు చేయాలి... -నారాయణపేట మండలం కోటకొండ పి.హెచ్.సి వైద్యాధికారికి సమ్మె నోటీసు అందజేత...



నారాయణపేట,(డీకే చాటింపు): ఆశాలకు కనీస ఫిక్స్డ్ వేతనం రూ.18 వేలు అమలు చేయాలని,పీఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ డిసెంబర్ 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆశాలు నిరవధిక సమ్మెలో వెళ్తున్నారని ఆశ యూనియన్ అధ్యక్షులు లక్ష్మీ,కార్యదర్శి నర్మదా తెలిపారు. అందులో భాగంగా నారాయణపేట జిల్లాలోని ఆశా కార్యకర్తలు సమ్మెలో భాగస్వామ్యం అవుతున్నారని,కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఆశలు సమ్మేలో ఉంటారని వారు తెలిపారు.నారాయ ణపేట మండలం కోటకొండ పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ ప్రతిభకు మంగళ వారంసమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకనగుణంగా వేతనాలు పెంచడం లేదని, పారితోషకం పేరుతో ఆశా కార్యకర్తల శ్రమను దోచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాలకు వైద్య సేవలు అందించడంలో రాత్రిం బగలు పనిచేస్తున్న ఆశా కార్యకర్తలను ప్రభుత్వాలు గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తమ హక్కుల కోసం డిసెంబర్ 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె కొనసాగుతుందని తెలిపారు.కరోనా కట్టడిలో ఆశా కార్యకర్తలు ముందుండి పని చేశారని ఆశా కార్యకర్తలకు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ గ్లోబల్ లీడర్ గా గుర్తించింది.కానీ మన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం కనీస వేతనం అమలు చేయాలన్న ఆలోచన చేయడం లేదని అన్నారు.ఈ సమస్య పరిష్కారమయ్యే దాకా ఎన్ని రోజులైనా సమ్మెలో ఉండడానికి ఆశా కార్యకర్తలు అందరూ సిద్ధపడాలని కోరారు.ఈ సమ్మె నోటీసు అందజేసిన వారిలో రత్నకుమారి,మంజుల,బాల్ నర్సమ్మ,గౌరిక, రాధిక ఎం. అంజమ్మ,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నవోదయ క్యాంపస్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ఇలాత్రిపాఠి ఆదేశం



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 03 (డీకే చాటింపు): జక్రాన్పల్లి మండలం కలిగోట్ లో నూత నంగా నెలకొల్పుతున్న జవహర్ నవోదయ విద్యాలయ కొత్త క్యాంపస్ భవన నిర్మాణ ప్రదేశాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం క్షేత్రస్థాయిలో సంద ర్శించారు. జే.వీ.ఎన్ నిర్వహణకు అనువైన పరిస్థితులు, అందు బాటులో ఉన్న వసతు లను నిశితంగా పరిశీ లించారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతతో వేగంగా జరిపించాలని, విద్యార్థులకు అన్ని వసతులు అందుబాటు లో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశిం చారు. పనులు చేపట్టే సందర్భంగా ఏవైనా ఆటంకాలు ఎదుర వుతున్నాయా అని ఆరా తీశారు. అటవీ శాఖతో పాటు ఇతర అన్ని రకాల అనుమ తులు తీసుకున్నా మని, ఎలాంటి సమస్యలు లేవని సంబంధిత అధికా రులు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యా ర్థుల ప్రయోజనార్థం ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ఈ విద్యా సంస్థ ను ఏర్పాటు చేస్తోంద ని, దీనిని దృష్టిలో పెట్టుకుని నిర్దేశిత గడువు లోపు పనులు పూర్తయ్యేలా చొరవ చూపాలని కలెక్టర్ అధికారులను ఆదే శించారు. తరగతి గదులు, డార్మెటరీ, డైనింగ్ హాల్, లైబ్రరీ, బాలబాలికలకు వేర్వేరుగా హాస్టల్ భవనాలు, స్టాఫ్ క్వార్టర్స్ కోసం నిర్మించనున్న భవన సదుపాయాల బ్లూ ప్రింట్ ను పరిశీలిం చారు.విద్యార్థులతో పాటు అధ్యాపకులు, సిబ్బందికి తగిన వసతి, బోధనా తరగ తుల నిర్వహణ వంటి వాటికి ఇబ్బందులు లేకుండా అవసరమైన సదుపాయాలు అందు బాటులో ఉండేలా చూడాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశిం చారు. నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక,మొరం నిల్వల కు నిబంధనల మేరకు వెంటదివెంట అను మతులు మంజూరు చేయాలని స్థానిక రెవెన్యూ అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ నీటి వసతి, రోడ్డు, విద్యుత్ వంటి అన్ని వసతులు సకా లంలో అందుబాటు లోకి రావాలని, విద్యార్థులు భద్రతకు ప్రాధాన్యత ఉండేలా ప్రహరీ నిర్మాణం చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. కనీసం రెండు మూడు వారాలకు ఒక పర్యాయం అయినా క్షేత్రస్థాయి సందర్శన జరుపుతూ, నిర్మాణ పనుల ప్రగతి గురించి తనకు నివేదించాలని ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ కు సూచించారు. కలెక్టర్ వెంట సంబం ధిత అధికారులు ఉన్నారు.

క్షయవ్యాధి లక్షణాలు, ముందస్తు గుర్తింపు, పరీక్షలు, చికిత్సపై అవగాహన



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 03 (డీకే చాటింపు): మోస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి ఆశా కార్యకర్తల సమావేశంలో మోస్రా మండల ప్రత్యేక అధికారి, వయోజన విద్య ఉప సంచాల కులు ఏ. పురుషోత్తం పాల్గొన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు, ముందస్తు గుర్తింపు, పరీక్షలు, చికిత్స మరియు పౌష్టికాహారం ప్రాముఖ్యత పై అవగా హన కల్పించారు. క్షయవ్యాధి బాధితుల కు పౌష్టికాహారం అందించేందుకు ఫుడ్ బాస్కెట్ల ను స్పాన్సర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి స్పందించిన రిటైర్డ్ DEO మరియు SCERT ప్రొఫెసర్ శ్రీ డా. టి. రవికాంత్ రావు కూడా ఒక బాధితు డికి ఫుడ్ బాస్కెట్ అందించేందుకు ముందుకు వచ్చారు.అనంతరం ULLAS -- నవ భారత అక్షరాస్యత కార్యక్రమం మరియు యూడీ ఓపెన్ స్కూల్ ప్రవేశాల పై ఆశా కార్య కర్తలకు అవగాహన కల్పించారు. »»Each One Teach Five -- ఒక్కొక్కరు ఐదుగురికి అక్షర జ్ఞానం నేర్పిద్దాం" అనే నినాదంతో ప్రతి ఆశా కార్యకర్త తమ పరిధిలో కనీసం ఐదుగురు నిరక్ష రాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.తదుపరి గోపూర్ గ్రామంలోని వయోజన విద్యాశాఖ మరియు స్నేహ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని సంద ర్శించి, శిక్షణ కార్యక్ర మాల పురోగతిని పరిశీలించారు.కార్య క్రమంలో డా. టి. రవికాంత్ రావు , రిటైర్డ్ ణజూ మరియు SCERT ప్రొఫెసర్, టి. రవీందర్, యూడీ జిల్లా కోఆర్డినేటర్, విజయ్, మోస్రా మండల వైద్యాధికారి, నాగనాథ్ మండల విద్యాధికారి; సూపర్‌వైజర్లు, ఆశా కార్యకర్తలు మరియు స్నేహ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ పాల్గొన్నారు.

నిత్యావసర ధరల పెరుగుదలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్ మహిళా విభాగం మౌన ప్రదర్శన...

.ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, (డీకే చాటింపు) నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని నిరసిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మార్కెట్ నుంచి ఎల్బీనగర్ చౌరస్తా వరకు మౌన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మహిళా నాయకులు 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోని నిత్యావసర వస్తువుల ధరలను, 2026లో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోని ధరలతో పోలుస్తూ రూపొందించిన పట్టికను ప్రదర్శించారు.బియ్యం, వంట నూనె, గ్యాస్ సిలిండర్, పాలు, చక్కెర, కందిపప్పు, గుడ్లు, ఉల్లిపాయలు, టమోటాలు తదితర నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను ప్రజల దృష్టికి తీసుకెళ్లారు. రోజురోజుకూ పెరుగుతున్న ధరలతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాల నెలవారీ బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం పడుతోందని మహిళా విభాగం ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా కుటుంబ ఆర్థిక వ్యవహారాలను నిర్వహించే మహిళలు పెరుగుతున్న ధరల కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంతో పాటు, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రజలకు కావాల్సింది కేవలం హామీలు కాదు.. పెరుగుతున్న ధరల నుంచి ఉపశమనం కూడా! అని బీఆర్ఎస్ మహిళా విభాగం స్పష్టం చేసింది.ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ మహిళా నాయకులు, బీఆర్ఎస్ మహిళా విభాగం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా



నిత్యావసర ధరల పెరుగుదలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్ మహిళా విభాగం మౌన ప్రదర్శన...

.ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి





ఎల్బీనగర్, (డీకే చాటింపు) నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని నిరసిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మార్కెట్ నుంచి ఎల్బీనగర్ చౌరస్తా వరకు మౌన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మహిళా నాయకులు 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోని నిత్యావసర వస్తువుల ధరలను, 2026లో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోని ధరలతో పోలుస్తూ రూపొందించిన పట్టికను ప్రదర్శించారు.బియ్యం, వంట నూనె, గ్యాస్ సిలిండర్, పాలు, చక్కెర, కందిపప్పు, గుడ్లు, ఉల్లిపాయలు, టమోటాలు తదితర నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను ప్రజల దృష్టికి తీసుకెళ్లారు. రోజురోజుకూ పెరుగుతున్న ధరలతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాల నెలవారీ బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం పడుతోందని మహిళా విభాగం ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా కుటుంబ ఆర్థిక వ్యవహారాలను నిర్వహించే మహిళలు పెరుగుతున్న ధరల కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంతో పాటు, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రజలకు కావాల్సింది కేవలం హామీలు కాదు.. పెరుగుతున్న ధరల నుంచి ఉపశమనం కూడా! అని బీఆర్ఎస్ మహిళా విభాగం స్పష్టం చేసింది.ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ మహిళా నాయకులు, బీఆర్ఎస్ మహిళా విభాగం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా

డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
బుధవారం,నవంబర్,4, 2026

ఏకధ్రువ ప్రపంచానికి చెక్ పెట్టినట్లేనా?

ప్రతిమనిషి పుట్టుకతోనే జీవించే హక్కుతో భూమిమీదకు వస్తాడు. మరణం అనేది ఆ హక్కుకు దూరం కావడమే! సాధారణ మరణం సహజ ప్రక్రియ. యుద్ధ మరణం అనేది ఉన్మాద చర్యతో జీవించే హక్కును అర్థాంతరంగా తుంచివేయడం. అందుకే ఏరకమైన యుద్ధమైనా వినాశ హేతువే? యుద్ధం ఒక పీడకచర్య. యుద్ధ మరణాలకు హేతుబద్ధత ఉండదు. మధ్యయుగాలలో యుద్ధమంటే వీరత్వానికి ప్రతీక. అటు తర్వాత ఆయుధం ప్రధానపాత్ర వహించింది. అధికారానికి ఆయుధం ప్రాకారంగా నిలిచింది. సాంకేతికత అభివృద్ధి చెందిన ఈ దశలో ఆయుధానిదే పైచేయి అయింది. ఇప్పుడు యుద్ధ వ్యూహాల్లో మార్పులొచ్చాయి. ఒకప్పుడు రష్యా, అమెరికా ప్రచ్ఛన్న యుద్ధస్థితి నుంచి, రష్యా అంతర్గత రాజకీయ మార్పుల తర్వాత అమెరికా ఏకధ్రువ ప్రపంచంగా ఎదిగింది. అంతేకాదు, తమ భూభాగంలో కాకుండా ప్రపంచం మొత్తం యుద్ధ స్థావరాలు ఏర్పరచుకొని, సైన్యాన్ని మోహరించి ప్రపంచ పోలీసుగా పెత్తనం చేస్తోంది. జనరల్ గడాఫీ, అలెండీ, సద్దాం హుస్సేన్ లాంటి ఎందరో దేశాధినేతలను హత్య చేయడంతో పాటు, ఆసియా, అమెరికా, ఆఫ్రికా ఖండాల్లో అనేక దేశాలతో యుద్ధాలు చేసింది. చివరకు తమ వ్యాపార సామ్రాజ్యానికి పోటీరాకుండా జపాన్‌లోని హిరోషిమా, నాగసాకి నగరాలపై అణుబాంబులు వేసి సామూహిక మానవహననానికి అమెరికా పాల్పడింది. వియత్నాంతో పదహారేళ్ల సుదీర్ఘ యుద్ధం తర్వాత అమెరికా దూకుడుకు కళ్లెం పడింది. ఇప్పుడు ఇరాన్‌తో భూతల యుద్ధంతో తలపడడం అంటే చావునోట్లో తలపెట్టడమేనన్న వ్యవహారం అర్థమైన తర్వాత ఇంటా, బయట ఏకాకిగా మారిన ట్రంప్, వ్యూహం మార్చి ఇరాన్‌తో సీజ్ ఫైర్‌కు తాపత్రయ పడ్డాడు. వ్యూహాత్మకంగా ఊపిరి పీల్చుకోవడానికి ఇరాన్ కూడా పది షరతులతో సిద్ధమైంది. సీజ్‌ఫైర్ అనబడే ఒప్పందం అనేది ఇటీవల కాలంలో ముందుకొచ్చిన దౌత్య ప్రక్రియనే. ఒకప్పుడు గ్రూపుల మధ్య ఒప్పందం ఇప్పుడు దేశాల మధ్యకు మారింది. భారత్–పాకిస్తాన్, ఇరాన్–ఇజ్రాయిల్ యుద్ధాలలో ట్రంప్ ముందుకు తెచ్చిన ప్రక్రియనే ఇది. కొత్తదేం కాదు, కాకుంటే ఓటమి అంచుల్లో పరువు దక్కించుకునే ఏకైక సూచిక! ట్రంప్ రెండువారాల యుద్ధ వెసులుబాటుకు ప్రయత్నమే ఆయనలో నెలకొన్న ఓటమి భయానికి నిదర్శనం. ఇరాన్‌లో 40మంది మహిళలు, 1 మంది పిల్లలు వెరసి 076 మంది ప్రజలు యుద్ధంలో మరణించారు, 6,500 ప్రజలు గాయపడ్డారు. మిత్రదేశం లెబనాన్‌లో మరో 13వందల మంది ప్రజలను ఇజ్రాయిల్ చంపేసింది. అంతేకాదు, యుద్ధ ప్రారంభంలోనే ఇజ్రాయిల్, అమెరికా కుట్రపూరితంగా ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖొమైనీని అంతం చేసింది. అయినా ఇరాన్ తమ మౌలిక వనరుల రక్షణ దృష్టితో సీజ్‌ఫైర్‌కు అంగీకరించింది. సుదీర్ఘ కాలం తమవెంట ఉన్న పశ్చిమ యూరప్ దేశాల యుద్ధ కూటమి ''నార్త్ అట్లాంటిక్ ట్రిటీ ఆర్గనైజేషన్' నాటోలోని 30 దేశాలు ఇరాన్‌పై ట్రంప్ దాడికి మద్దతివ్వలేదు. సరికదా కొన్ని దేశాలు నేరుగా ఇరాన్‌కు మద్దతు తెలిపాయి. ఇక ప్రపంచ దేశాల ప్రజలతో పాటు, తనదేశంలో ప్రజలు నిరసన పతాకస్థాయికి చేరడంతో ట్రంప్ ఓ అడుగు సీజ్‌ఫైర్ పేరుతో వెనక్కి తగ్గాడు తప్ప, తనలోని యుద్ధ పిపాసి ఇంకా చావలేదు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత పిచ్చోడి చేతిలో రాయిలా ప్రపంచ దేశాలపై టారిఫ్‌ల పేరుతో విరుచుకుపడ్డాడు. గాజా విషయంలో ఇజ్రాయిల్ అమానుష కాండకు పరోక్షంగా మద్దతిచ్చాడు. పనామా అధ్యక్షుడు నోరిగోను మాదకద్రవ్యాల పేరుతో జైలు శిక్ష వేసి నిర్భందించాడు.''ఆపరేషన్ అబ్జార్వేట్ రిజర్వ్'' పేరుతో ప్రజలచేత ఎన్నికైన వెనెజులా అధ్యక్షుడు మదురో, ఆయన భార్య సిలియాలను అర్ధరాత్రి ఇంటినుంచి కిడ్నాప్ చేసి అమెరికా జైలులో నిర్భంధించాడు.కేవలం ఆయిల్‌పై నియంత్రణ కోసం ఒకదేశ సార్వభౌమత్వాన్ని ప్రశ్నార్థకం చేయడమే కాక, తన పదవీ కాలం ముగిసిన తర్వాత వెనెజులాలో ఎన్నికలని కుళ్లు జోకులు వేస్తున్నాడు. పక్క రాష్ట్రం మెక్సికోతో ఘర్షణ, చిన్నదీవి లాంటి దేశం క్యూబాపై మానవత్వం మరచి ఆంక్షలు పెట్టడంతో పాటు, ఇరాన్ యుద్ధం తర్వాత క్యూబా అంతు చూస్తానంటున్నాడు. మరోవైపు పక్క దేశం కెనడాను తమదేశంలో అంతర్భాగం రాష్ట్రంగా కలుపుకుంటామని అవాకులు చవాకులు పలుకుతున్నాడు. నాటోలో అంతర్భాగమైన డెన్మార్క్‌కు చెందిన గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకుంటామని ప్రకటించి నాటో కూటమి దేశాల్లో తమ పరపతి కోల్పోయాడు. ఆఫ్ఘనిస్తాన్‌లోని కాందహార్ విమానాశ్రయం కావాలని పట్టుబడుతున్నాడు. ఇవన్నీ ట్రంప్ ఆయా దేశాల సార్వభౌమాధికారాన్ని గౌరవించకుండా వేస్తున్న చిల్లర వేషాలు తప్ప మరొకటి కాదు. మరో ముఖ్యమైన విషయం. ఎప్‌స్టీన్ ఫైల్స్ నుండి బయటపడడం కోసం, అత్యంత పెద్దదైన ఆసియా ఖండంలో పట్టుకోసం మరో యుద్ధోన్మాద దేశం ఇజ్రాయిల్‌తో కలిసి కుట్రపన్నాడు!.



అటవీ భూముల రక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్3(డీకే చాటింపు): నిజామాబాదు జిల్లా లోని అటవీ భూములు, వన్య ప్రాణులపరిరక్షణ కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా సమీక్ష సమావేశం లో అటవి శాఖ అధికారు లను కోరారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ,జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, అటవీ భూము లు మరియు వన్య ప్రాణుల సంరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోఅటవీ విస్తీర్ణం , వన్య ప్రాణుల సంరక్షణ ఇతర అంశాల స్థితి గతులు,చట్టాల అమలు తీరు గురించి జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్ వివరించారు. సిరికొండ ప్రాంతంలో భూ ఆక్రమ ణలు ఒకింతఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. ఈ సందర్భం గా అధికారులు మాట్లాడుతూ , జిల్లాలో అటవీ విస్తీర్ణం తగ్గకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడ కూడా అటవీ భూము లు అన్యాక్రాంతం కాకుండా పక్కాగా సరిహద్దులు ఏర్పాటు చేయాలన్నారు. సరి హద్దు సమస్య నెలకొని ఉన్న ప్రాంతాల్లో అటవీ రెవెన్యూ శాఖలు సమన్వయంతో వ్యవహరిస్తూ, జాయిం ట్ సర్వే ద్వారా రికా ర్డులు పక్కాగా పరిశీ లిస్తూ సరిహద్దులను నిర్ధారించాలని అన్నారు. ఆర్ ఓ ఆర్ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలన జరపాలన్నారు. అటవీ పరిరక్షణ చట్టాలను పక్కాగా అమలు చేయాలని సూచించా రు. అటవీ భూములు, వన్య ప్రాణుల సంర క్షణకు పోలీస్ శాఖ తరపున పూర్తి సహ కారం అందిస్తామని అన్నారు. సమావేశం లో అదనపు కలెక్టర్ రాజాగౌడ్ తో పాటు సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు.

ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యేలు



నిజామాబాద్ నవంబర్ 3 (డీకే చాటింపు): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని నిజామా బాద్ జిల్లా బి ఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యేలు ఆశన్న గారి జీవన్ రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేష్ గుప్తా లు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు నియో జకవర్గాల ప్రజలు బాగుండాలని వేడు కున్నారు.ఈ సంద ర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది మరియు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయ కులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రో చ్ఛారణ ల మధ్య ప్రత్యేక పూజలు నిర్వ హించి, ఆశీర్వచ నాలు అందజేశారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వదిం చారు.ఆశన్నగారి జీవన్ రెడ్డి మాట్లాడు తూ ఘన స్వాగతం పలికి, ఆతిథ్యం అందించిన ఆలయ అధికారులు, సిబ్బంది మరియు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఎల్‌నినో ప్రభావంతో ఎండిన పంటలు

క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

-తక్కువ నీటి వినియోగంతో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలి... -నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక... -నారాయణపేట మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన కలెక్టర్...





నారాయణపేట,(డీకే చాటింపు): ఎల్‌నినో ప్రభావంతో నారాయణపేట జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు,భూగర్భ జలాల తగ్గుదల కారణంగా పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక మంగళవారం క్షేత్రస్థాయిలో పర్యటించి పంటల పరిస్థితిని పరిశీలించారు. నారాయణపేట మండలం అప్పక్ పల్లి,చిన్నజట్రం,కొల్లం పల్లి గ్రామాల్లో పర్యటించిన కలెక్టర్ ఆయా గ్రామాలకు చెందిన రైతుల పంట పొలాలను సందర్శించి వర్షాభావ పరిస్థితుల వల్ల దెబ్బతిన్న వంటలను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అప్పక్‌పల్లి గ్రామానికి చెందిన రైతు సాగు చేసిన వరి,టమాట,మిరప పంటలను కలెక్టర్ పరిశీలించారు.సకాలంలో వర్షాలు కురవకపోవడం, భూగర్భ జలమట్టం తగ్గిపోవడంతో బోర్లలో నీరు అడుగంటిపోయి పంటలకు సాగునీరు అందకపోవడంతో పంటలు ఎండిపోయిన పరిస్థితిని రైతు కలెక్టర్‌కు వివరించారు.ముఖ్యంగా వరి పంటకు అవసరమైన నీరు అందుబాటులో లేకపోవడంతో పంటను కొనసాగించలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.తాను ఇతరుల భూమిని కౌలుకు తీసుకుని పంటలు సాగు చేస్తున్నానని,పంటల సాగు కోసం పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని రైతు తన ఆవేదనను కలెక్టర్‌కు వివరించారు.రైతు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్న కలెక్టర్ విచారం వ్యక్తం చేస్తూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులు,నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల సాగుపై ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు.అనంతరం చిన్నజట్రం,కొల్లంపల్లి గ్రామాల్లో మరో ఇద్దరు రైతులు సాగు చేసిన వరి పంటలను కూడా కలెక్టర్ పరిశీలించారు. వర్షాలు లేకపోవడం, బోర్లలో నీటి లభ్యత తగ్గిపోవడంతో ఎండిపోయిన పంటలను పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. గత సంవత్సరం ఇదే సమయంలో వర్షపాతం ఎలా ఉందని, అప్పట్లో ఎంత విస్తీర్ణంలో పంటలు సాగు చేశారని,ప్రస్తుత పరిస్థితులతో పోలిస్తే దిగుబడులు, పెట్టుబడులు, ఆదాయంలో ఎంత తేడా వచ్చిందని రైతులను అడిగి వివరా లు తెలుసుకున్నారు.ప్రభావం వల్ల వాతావరణంలో చోటుచేసుకునే మార్పులు వర్షపాతంపై ప్రభావం చూపే అవకాశం ఉం దని, వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో వ్యవసాయ రంగం సవాళ్లను ఎదుర్కొంటోందని కలెక్టర్ పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో భూగర్భ జలాలపై ఒత్తిడి పెరుగుతోందని, బోర్లలో నీటి లభ్యత తగ్గిపోవడం వల్ల ముఖ్యంగా అధిక నీటి అవసరం ఉన్న పంటల సాగు రైతులకు భారంగా మారుతోందని తెలిపారు. రైతులు కేవలం వర్షాలపైనే ఆధారపడ కుండా అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూగర్భ జలాల పరిస్థితి, నేల స్వభావం, వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అధిక నీటి వినియో గం అవసరమయ్యే సంప్రదాయ పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని తెలిపారు.

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో పంటల పరిస్థితి, నీటి వనరుల లభ్యత, సాగు విస్తీర్ణం తదితర అంశాలను పరిశీలిస్తూ రైతులకు అవసరమైన వ్యవసాయ సలహాలు అందించాలని తెలిపారు.వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించడంతో పాటు నీటి పొదుపు పద్ధతులపై సూచనలు చేయాలని పేర్కొన్నారు.రైతులు ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల సాగులో తగిన మార్పులు చేసుకో వాలని,ప్రకృతి పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా పెట్టుబడి నష్టాలను తగ్గించుకునే ప్రయత్నం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులపై ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం దృష్టి సారిస్తున్న నేపథ్యంలో రైతులకు సరైన సమయంలో వ్యవసాయ సలహాలు అందించడం, ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయ రంగానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్,మండల వ్యవసాయ శాఖ అధికారి దినకర్,ఏఈవోలు పాల్గొన్నారు.

గోశాలలకు పశుగ్రాసం పంపిణీ



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 3 (డీకే చాటింపు): బాన్సువాడ నియోజక వర్గం కోటగిరి మండల పరిషత్ మాజీ అధ్య క్షులు, సీనియర్ నాయకులు వల్లెపల్లి శ్రీనివాసరావు గోశాల లకు పశుగ్రాసం ఉచి తంగా పంపిణీ చేశారు. ఎలినినో ప్రభావంతో రబి వరి పంట తగ్గు తుందని గోశాలల వారు ఆవేదన వ్యక్తం చేస్తుండగా తనవంతు 11 వందల గడ్డి మోపులు వివిధ గోశాలలకు పంపిణీ చేశారు. నిజామా బాదులోని నాగారం గోశాలకు 750 గడ్డిమోపులు అదే విధంగా బోధనలోని గోశాలకు 350 గడ్డి మోపులు పంపిణీ చేశారు. మల్లేపల్లి శ్రీనివాసులు యువసేన ఆధ్వర్యంలో పశుగ్రాసం పంపిణీ చేశారు.

హోం శాఖ సహాయ మంత్రికి ఘన స్వాగతం



ఆర్మూర్ విలేకరి నవంబర్ 3 (డీకే చాటింపు): మామిడిపల్లి నేషనల్ హైవేపై(ఓల్డ్ నిమ్మల గార్డెన్)నిర్మల్ వెళ్తున్న కేంద్ర హోంశాఖసహాయ మంత్రి బండి సంజయ్ కి ఆర్మూర్ నియోజక వర్గ బిజెపి కార్యకర్తలు మరియు ఎమ్మెల్యే పైడి రాకేష్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భం గా కార్యకర్తలకు అభి వాదం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలంగాణ లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటుకు ప్రతి ఒక్క రూ కృషి చేయాలని బండి సంజయ్ పిలు పు నిచ్చారు. అనంత రం నిర్మల్ బయలుదేరి వెళ్లారు.

వర్ని 30 పడకల ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 3(డీకే చాటింపు): బాన్సువాడ నియోజకవర్గ వర్ని మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఎమ్మెల్యే, వ్యవ సాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను స్వయంగా కలిసి వారికి అందుతున్న వైద్య సేవలు, వైద్య సదుపా యాల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందుతుందా లేదా అనే విషయంపై వైద్యులను ఆరా తీశారు.అనంతరం డీసీహెచ్ఓ శ్రీనివాస్ ప్రసాద్ తో మాట్లాడి ఆసుపత్రిలో అందు బాటులో ఉన్న వైద్య సిబ్బంది వివరాలు, అవసరమైన వైద్య సిబ్బంది నియామకం, ఆసుపత్రికి రావాల్సిన వైద్య పరికరాలు, ఇతర మౌలిక సదు పాయాల గురించి చర్చించారు.ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసర మైన చర్యలు తీసుకో వాలని ఈ సందర్భంగా వైద్య అధికారులకు పలు సూచనలు చేశారు.

42 ఏళ్ల విద్యాబోధన సామాజిక సేవకు ఘన సన్మానం



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 3 (డికె చాటింపు): విద్యా బోధనతో పాటు సామాజిక సేవలు అందించి అక్టోబర్ 31న ఉ ద్యోగ విరమణ పొందిన జిపిఎస్ కోట గల్లి శంకర్ భవన్ పాఠశాలప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్ అభినందనీ యుడని నిజామాబాద్ అర్బన్ఎమ్మెల్యేధన్పాల్ సూర్యనారాయణ గుప్త, నగర మేయర్ కూరగాయల ఉమా రాణి కొనియాడారు. పట్టణంలోని సాయి నగర్ లో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సన్మాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారా యణ గుప్తా ,నగర మేయర్ కూరగాయల ఉమారాణి ,మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గైని గంగారాం ,సామాజిక కార్యకర్త బంగారు సాయిలు ,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి తొంట సత్యనారాయణ పెంట అంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యదేవర దానయ్యముఖ్య అతి థిగాహాజరయ్యారు . 1985లో ఉపాధ్యా యుడిగా జీవితం ప్రారంభించిన రామచందర్ గైక్వాడ్ ప్రధానోపాధ్యాయుడి స్థాయికి చేరి 42 సంవత్సరాల పాటు విద్యారంగానికి సేవలందించి ఎంతోమంది విద్యార్థులను భావిభా రత పౌరులుగా తీర్చిది ద్దడం గొప్ప విషయం అని వార్తలు కొని యాడారు. తాను పనిచేసిన ప్రతిచోట విద్యార్థుల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టి బచ్పన్ బచావో ఉద్యమం ద్వారా బడి ఈడుపిల్లలను గుర్తించి బడిలో చేర్పించి వారికి విద్యా బోధన అందించ డంలో ఎంతో సంతృప్తినిచ్చిందని రామచందర్ గైక్వాడ్ అన్నారు. ఆయన పని చేసినప్రతిచోట విద్యా ర్థులు తల్లిదండ్రుల మన్ననలు పొందారని ఉపాధ్యాయ వృత్తిలో రాకముందు జర్న లిస్టుగా పనిచేసి సమాజం పట్ల లోతైన అధ్యయనం చేసిన వ్యక్తి అని పేద బడుగు వర్గాల పిల్లల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసిన ఉత్తమ ఉపాధ్యాయుడని మిత్రులుకొనియాడారు మేయర్ కూరగాయలు ఉమారాణి మాట్లాడు తూ విద్య బోధనతో పాటు సామాజిక సేవలు అందించే వ్యక్తులు అరుదుగా ఉంటారని అందరినీ కలుపుకుని పోయి నాణ్యమైన విద్యను అందించడం ప్రశంస నీయమని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషం గా ఉంటూ ప్రశాంత మైన జీవితాన్ని గడపాలని మేయర్ అకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందుతున్న రామచందర్ గైక్వాడ్ దంపతులను ఎమ్మెల్యే మేయర్ తో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పూర్వ విద్యార్థులు వివిధ పాఠశాలలో తనతో పని చేసిన ఉపాధ్యాయ బృందం దళిత కళ్యాణ్ సమితి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఘనంగా సన్మానించారు.



యతీంద్ర సప్తతి మారథాన్ లో లియో అయాన్ తక్షణ శక్తిని అందించిందన్న ఈక్వాలిటీ రన్నర్స్

హైదరాబాద్,, (డీకే చాటింపు) సమతామూర్తి, శ్రీరామనగరం, ముచ్చింతల్, శంషాబాద్ లో ఏర్పాటు చేసిన మారథాన్ ను ప్రారంభించిన త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి, దేవనాథ్ స్వామి వారు. జై శ్రీమన్నారాయణ ప్రతి ఒక్కరూ సోదరభావంతో తమ దైనందిన జీవితంలో నడక, పరుగును అలవర్చుకోవాలని చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారు పిలుపునిచ్చారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి యతీంద్ర సప్తతి 70వ తిరునక్షత్రం స్వామి వారి పుట్టినరోజును పురస్కరించుకొని మారథాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లియో అయాన్ ఎలక్ట్రోలైట్ ఎనర్జీ బిళ్ళలు విత్ వాటర్ తో ఎనర్జీ డ్రింక్ ను మారథాన్ లో పాల్గొన్న వారికి అందజేయడం జరిగింది. లియో అయాన్ ఎలక్ట్రోలైట్ ఎనర్జీ ప్రొడక్ట్ ను శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మగళాశాసనములతో శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ దేవనాథ్ స్వామివారు ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా రన్నర్స్ లియో అయాన్ ఎలక్ట్రోలైట్ ఎనర్జీ డ్రింక్ అద్భుతంగా తక్షణ శక్తిని రీజనరేట్ చేసిందని స్వామి వారి తిరునక్షత్రం సందర్భంగా ఉచితంగా అందజేసిన



లియో అయాన్ బృందానికి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లియో అయాన్ కంపెనీ సీఈఓ సాహిల్ బాబు ప్రతినిధులు శివకుమార్, సిద్ధూ, శశాంక్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కామినేని హాస్పిటల్స్ ఎల్బీనగర్ వారు అంబులెన్స్ ప్రాథమిక చికిత్స కిట్స్ తో యతీంద్ర సప్తతి మారథాన్ లో అవసరమైన వైద్య సేవల కోసం మారథాన్ లో పాల్గొనడం జరిగింది.

ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగు లపై శీత కన్ను

నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల ధ్వజం

నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 3 (డీకే చాటింపు): ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగు లపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి పట్ల నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు అసహనం వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె విరమించేది లేదని జె ఏ సి నాయకులు సందీప్ దత్తాత్రే, డాక్టర్ రామకృష్ణ ,అయుబు, డాక్టర్ అజ్మతుల్లా, మురళి, తరుణ్ వనజ పుష్ప వెంకటేష్, పృథ్వి, వంశీ, తదితర నాయకులు తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగుల పట్ల శీత కన్ను చూపడం పర్మనెంట్ ఉద్యోగుల పట్ల ఒక రకంగా ఉండడం శోచనీయమని ఫౌండేషన్ కార్యదర్శి 104 మాజీ కో ఆర్డినేటర్ సత్యనారా యణ అన్నారు. 22 రోజులుగా సమ్మె చేస్తున్న నిరాశ చెందవద్దని ప్రభుత్వం తప్పకుండా దిగివచ్చి సమస్యలు పరిష్కరిస్తుందని ఐకమత్యంతో ఉండాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సిందే నని గత 22 రోజులుగా సమ్మె చేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు ఒక్కతాటిపై ఉన్నామని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రజారోగ్యంపై ముఖ్యం గా నగర ప్రాంతాలలో గర్భిణీ స్త్రీలు శిశువులు సరియైన టీకాలు అందక ఇక్కట్లు ఎదుర్కొంటునారని అయినా



ప్రభుత్వం కు చలనం లేకపోవడం పట్ల వివిధ సంఘాల వారు దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం బాధాకరమని వెంటనే సమస్యలు పరిష్కరించి ఉద్యోగుల బాధలు తీర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

మేడిగడ్డ బ్యారేజీని

పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు

సీఎం రేవంత్ రెడ్డికి కాలేశ్వరం

నీళ్లు కనబడటం లేదా మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల తీవ్ర ఆగ్రహం

నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 3 (డీకే చాటింపు): కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నా రని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మేడిగడ్డ బ్యారేజీని ప్రత్యక్షంగా సందర్శించి అక్కడి పరిస్థితులను, నీటి లభ్యతను పరిశీ లించారు.ఎన్నికల సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టును 'కూలేశ్వరం' అంటూ దుష్ప్రచారం చేసి ప్రజల ఓట్లు దండుకుని అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు మేడిగడ్డ వద్ద నీటి లభ్యత ఉన్నప్పటికీ రైతులకు నీరు అందించడంలో ఎందుకు విఫలమవుతోందని ప్రశ్నించారు. ప్రాజెక్టుపై నాడు చేసిన ఆరోపణ లకు,నేటి పరిస్థితులకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్చేశారు.ఒకవైపు ప్రజలను నీటి వృథా చేయవద్దంటూ హెచ్చరిస్తూ, మరోవైపు రైతులకు సాగునీరు అందించకుండా పంటలు వేయడం మీ కర్మ అంటూ మాట్లాడ టం కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరికి నిదర్శనమని విమ ర్శించారు. రైతుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని నిలదీశారు.తెలంగాణ రైతాంగానికి సాగునీరు అందించాల్సిన బాధ్యతను విస్మరించి, ఇతర ప్రాంతాల ప్రయోజనాల కోసం తెలంగాణ నీటి హక్కులను నిర్లక్ష్యం చేస్తున్నారా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలే ప్రభుత్వానికి ప్రాధా న్యత కావాలని స్పష్టం చేశారు.మేడిగడ్డ వద్ద అందుబాటులో ఉన్న నీటిని సాంకేతిక నిపుణుల సూచనలు, బ్యారేజీ భద్రతా ప్రమా ణాలకు అనుగుణంగా పరిశీలించి, సాధ్యమైన వెంటనే పంపులు ప్రారంభించి రైతులకు సాగునీరు అందించే



చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మేడిగడ్డ బ్యారేజీని సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీ లించాలని బిగాల గణేష్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్నికల సమయంలో చేసిన ఆరోపణలు, ప్రస్తుత పరిస్థితులపై ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని, తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులకు సాగునీరు అందించకపోతే, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళనలు చేపడతా మని గణేష్ బిగాల హెచ్చరించారు. కార్య క్రమంలో బాల్కొండ ఎమ్మెల్యే మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి , సిర్ప రాజు,ప్రభాకర్ రెడ్డి,సత్యప్రకాశ్, దండు శేఖర్ జగత్ రెడ్డి పాల్గొన్నారు.

జగన్ లో కొత్త ఆందోళన



విశాఖపట్టణం, : ఓటమి ఇచ్చిన గాయం కంటే, రానున్న రోజుల్లో చుట్టుముట్టబోయే చట్టపరమైన ఉచ్చులే వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డిలో ఆందోళనను రేకెత్తిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల ఆయన అడుగులు, ప్రసంగాలు, ఆకస్మిక కార్యాచరణలను నిశితంగా పరిశీలిస్తే ఆ అంతర్గత కంగారు స్పష్టంగా బయటపడుతోంది. నిరుద్యోగులను రెచ్చగొట్టేందుకు డీఎస్సీ క్రీడా కోటాపై ఆధారాల్లేని ఆరోపణలు గుప్పించడం, ఏ చిన్న అవకాశాన్ని వదలకుండా హుటాహుటిన రాజ్ భవన్కు పరుగులెత్తి గవర్నర్కు వినతిపత్రాలు సమర్పించడం వంటివి ఆయన కంగారును చూపిస్తున్నాయి.ఏపీలో గత ఐదేళ్ల పాలనలో సాగిన భారీ లిక్కర్ సిండికేట్ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ శరవేగంగా పావులు కదుపుతోంది. ఢిల్లీ మద్యం కుంభకోణాన్ని మించిన రీతిలో సాగిన నగదు లావాదేవీలు, డిస్టిలరీల బెదిరింపులు, ప్రత్యేక బ్రాండ్ల ముసుగులో జరిగిన దోపిడీకి సంబంధించిన మనీ ట్రయల్స్ చిక్కుముడులను దర్యాప్తు సంస్థలు పక్కా ఆధారాలతో ఛేదించినట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. దర్యాప్తు పరిధి విస్తరిస్తున్న కొద్దీ తాడేపల్లి కీలక చక్రాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.ఈ మొత్తం వ్యవహారంలో జగన్కు అత్యంత సన్నిహితుడిగా, తెరవెనుక ఆర్థిక లావాదేవీలను పర్యవేక్షించినట్లు ప్రచారంలో ఉన్న ఆయన సమీప బంధువు అనిల్ రెడ్డి పాత్రపై దర్యాప్తు సంస్థల నిఘా మరింత కఠినతరమైంది. లిక్కర్ స్కామ్లో ముడుపుల సేకరణ, వాటిని హవాలా మార్గాల్లోకి మళ్లించడం వెనుక కీలక సూత్రధారిగా భావిస్తున్న అనిల్ రెడ్డిని ఈడీ ఏ క్షణమైనా అదుపులోకి ఒకసారి సూత్రధారులు పట్టుబడితే దర్యాప్తు సెగ నేరుగా అధినేత ద్వారాలనే తాకుతుందని జగన్కు స్పష్టంగా అర్థమైపోయింది. అందుకే గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకవైపు మీడియా సమావేశాల్లో దూకుడు ప్రదర్శిస్తూనే, మరోవైపు తీవ్ర నైతిక రక్షణలోకి వెళ్లే పరిస్థితి తలెత్తింది.ఇదే సమయంలో ఆయన బెంగళూరు ప్యాలెస్ కేంద్రంగా సాగుతున్న రహస్య మంతనాలు సరికొత్త రాజకీయ చర్చకు తెరలేపాయి. తన ప్రభుత్వ హయాంలో వైఎస్సార్సీపీ తరపున రాజ్యసభకు పంపిన రిలయన్స్ గ్రూప్ కీలక ప్రతినిధి పరిమళ్ నత్వానీ ఇటీవల బెంగళూరులో ఓ వివాహ వేడుకకు హాజరైనప్పుడు.. రాజధాని నిర్మాణాలతో ముందుకెళ్తుంటే.. మరోవైపు జగన్ మాత్రం పాత స్క్రిప్టులు వల్లెవేస్తూ, కల్పిత ఆరోపణలతో కాలం వెళ్లదీస్తున్నారు. పచ్చి అబద్ధాలతో ప్రజలను నమ్మించలేమని తెలిసినప్పటికీ, కేసుల నుంచి ప్రజా దృష్టిని మరల్చడానికి ఆయన చేస్తున్న ఈ ఆపసోపాలు సొంత కేడర్లోనే నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తున్నాయి. కేంద్ర దర్యాప్తు సంస్థల దూకుడు, అనిల్ రెడ్డి చుట్టూ బిగుస్తున్న ఉచ్చు, బెంగళూరు రహస్య భేటీలు.. ఇవన్నీ జగన్ రాజకీయ భవితవ్యం తీవ్ర సంక్షోభంలో పడిందనడానికి ప్రత్యక్ష నిదర్శనాలుగా నిలుస్తున్నాయి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి విశాఖ నేతలను పిలిపించుకుని ప్రసంగించారు.

గేటర్ ఎన్నికలపై ఆచితూచి అడుగులు

హైదరాబాద్, ఖైరతాబాద్ శాసనసభ స్థానానికి ఉపఎన్నిక అనివార్యమైంది. సుప్రీంకోర్టు తీర్పుతో ఖైరతాబాద్ ఉపఎన్నికల కౌంట్డౌన్ ప్రారంభం కాగా, రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆరు నెలల వ్యవధిలోనే ఇక్కడ ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంది. అయితే ఖైరతాబాద్తో పాటు విస్తృతమైన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వ్యాప్తంగా స్థానిక సమరానికి ఎందుకు ముహూర్తం ఖరారు కావడం లేదనేది ఇప్పుడు హైదరాబాద్ రాజకీయాల్లో ఆసక్తికరమైన చర్చగా మారింది. జీహెచ్ఎంసీ పాలకమండలి పదవీకాలం ఫిబ్రవరిలోనే ముగిసినప్పటికీ, ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల వైపు వేగంగా అడుగులు వేయకపోవడం వెనుక పలు రాజకీయ, పరిపాలనాత్మక కారణాలు ఉన్నాయి.గ్రేటర్ పాలనను మరింత వేగవంతం చేసేందుకు జీహెచ్ఎంసీని మూడు మున్సిపల్ కార్పొరేషన్లు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్గిరిగా విభజించారు. ఈ విభజన తదుపరి పునర్విభజన , వార్డుల సంఖ్య పెంపు, బీసీ రిజర్వేషన్లపై కోర్టుల్లో నడుస్తున్న వివాదాలు ప్రభుత్వం ముందుకు రాకుండా అడ్డంకిగా మారాయి. ఖైరతాబాద్ ఉపఎన్నిక ఎలాగూ తప్పదు కాబట్టి, అదే ఊపులో గ్రేటర్ ఎన్నికలను కూడా నిర్వహించి ముగించేస్తే ఒక పని అయిపోతుందనే ప్రతిపాదన ఉన్నప్పటికీ, కాంగ్రెస్ నాయకత్వం మాత్రం అత్యంత జాగ్రత్తగా అడుగులు వేస్తోంది. నిజానికి గ్రేటర్ పరిధిలో ఇప్పటివరకు జరిగిన రెండు అసెంబ్లీ ఉపఎన్నికల్లోనూ కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. ఈ వరుస విజయాలు అధికార పార్టీకి మంచి మైలేజ్ ఇచ్చాయనడంలో సందేహం లేదు. అయినప్పటికీ గ్రేటర్ కార్పొరేషన్ స్థానిక పోరు విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఎందుకు సందేహిస్తోంది? మొదటిది, అసెంబ్లీ లేదా పార్లమెంట్ ఉపఎన్నికల సరళి వేరు, మున్సిపల్ వార్డు స్థాయి ఎన్నికల సరళి వేరు. కార్పొరేటర్ల స్థాయి పోరులో స్థానిక సమస్యలు, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, మూసీ పునరుజ్జీవన పథకం వల్ల ప్రభావితమైన నిర్వాసితుల అసంతృప్తి నేరుగా ఓటింగ్పై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కొన్ని ఆక్రమణల తొలగింపు కార్యక్రమాలు గ్రేటర్ పరిధిలోని మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాల్లో కొంత కలకలం రేపాయి. ఈ పరిస్థితుల్లో ముందస్తుగా గ్రేటర్ ఎన్నికలకు వెళ్తే అది ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలకు



కలిసివస్తుందేమోననే భయం కాంగ్రెస్ స్థానిక నేతల్లో ఉందనే ప్రచారం ఉంది.రెండవది, కాంగ్రెస్కు హైదరాబాద్ నగర పరిధిలో ఉన్న బలమైన కేడర్ కొరత. గతంలో ఎంఐఎం, బీఆర్ఎస్లకు గ్రేటర్లో పక్కా యంత్రాంగం ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర పార్టీల నుంచి కొంతమంది విలీనమైనప్పటికీ, వార్డు స్థాయిలో 300 వార్డుల పరిధిలో సరైన అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవడం కాంగ్రెస్కు ఐక్యతాపరంగా పెద్ద సవాలుగా మారనుంది. పార్టీ అంతర్గత విభేదాలు బయటపడితే గ్రేటర్ గెలుపుపై ప్రభావం పడుతుందనే యోచనలో నాయకత్వం ఉంది. ఖైరతాబాద్ ఉపఎన్నిక ఫలితం కాంగ్రెస్కు లిట్మస్ టెస్ట్గా మారబోతోంది. ఒకవేళ ఖైరతాబాద్లో దానం నాగేందర్ , కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజారిటీతో విజయం సాధిస్తే, ఆ పొలిటికల్ వేవ్ను వాడుకుని తక్షణమే గ్రేటర్ కార్పొరేషన్ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది. అప్పటివరకు న్యాయస్థానాల్లో ఉన్న లీగల్ అడ్డంకులను క్లియర్ చేసి, వార్డుల రిజర్వేషన్లను ఖరారు చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.రాబోయే 3 నుంచి 4 నెలల్లో ఖైరతాబాద్ ఉపఎన్నికతో పాటు గ్రేటర్ సమరంపై రేవంత్ రెడ్డి సర్కార్ ఒక స్పష్టమైన నిర్ణయానికి రాక తప్పదు.

అన్నాబత్తునికి బిగిస్తున్న ఉచ్చు

గుంటూరు, : మాయ.. మంత్రం.. తంత్రం.. ఈ మూడు పదాలను ఆయన పాటించారు. బ్రహ్మాండంగా కోట్లు కొట్టేశారు. లేనిది ఉన్నట్టుగా భ్రమ కల్పించారు. మొత్తానికి మాయ చేసారు. కాకపోతే రోజులన్నీ ఒకే విధంగా ఉండవు కదా. అధికారంలో ఉన్నారు కాబట్టి అప్పట్లో ఎలా చేసినా చెల్లుబాటయింది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అలాంటి అవకాశం కూడా లేదు. మొత్తంగా చూస్తే చేసిన మోసం.. సాగించిన వ్యవహారం అన్ని కళ్ళ ముందు కనిపిస్తున్నాయి.వైసీపీ మాజీ ఎమ్మెల్యే అన్నా బత్తుని శివకుమార్ కు సంబంధించిన వ్యవహారంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఆయన మెడకు ఉచ్చు గట్టిగానే బిగిస్తున్నట్టు తెలుస్తోంది. పోలీసుల దర్యాప్తులో భాగంగా ఏపీజే ఇంపెక్స్ పేరుతో సుమారు మూడు కోట్ల రుణాన్ని శివకుమార్ 019లో తీసుకున్నారు. రుణం పొందిన తర్వాత బ్యాంకు ఖాతాలలో జరిగిన లావాదేవీలు.. ఇతర అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారు. లోన్ తీసుకున్న తర్వాత కంపెనీ పేరుతో శివకుమార్ వ్యాపార కార్యకలాపాలు సాగించలేదా.. కేవలం డబ్బు పొందడానికి మాత్రమే కంపెనీ పేరును ఉపయోగించారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు తెలుస్తోంది.. అయితే ఈ అంశాలకు సంబంధించి తుది నిర్ధారణ ఇంకా రావాల్సి ఉంది. అయితే ఈ కంపెనీ ద్వారా ఎటువంటి కార్యకలాపాలు సాగించారు.. రుణం ఎలా తీసుకున్నారు.. దానికి ఎటువంటి పత్రాలు సమర్పించారు.. అనే విషయాలు దర్యాప్తు పూర్తయిన తర్వాత వెలుగులోకి వచ్చే అవకాశం ఉందిఈ కేసులో కంపెనీ నిర్వహణ.. లోన్ తీసుకోవడాని కి సమర్పించిన పత్రాల వంటి వాటి మీద పోలీసులు దృష్టి సారించినట్టు తెలుస్తోంది. గతంలో భూమికి సంబంధించిన సర్వే వివరాలు.. ఎన్ కంబరెన్స్ సర్టిఫికెట్లు.. వంటి పత్రాల మీద అనుమానాలు వ్యక్తమయ్యా యి. అయితే వాటిని ఎవరు జారీ చేశారు.. ఎటువంటి ఆధారాలతో వాటిని ధ్రువీకరించారు.. సంబంధిత అధికారులు వాటి మీద సంతకాలు ఎలా పెట్టారు.. వంటి అంశాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా తెనాలి పురపాలకం.. కొత్తపేట నబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అధికారులు రికార్డులు పరిశీలిస్తున్నారు.ప్రధానంగా ఏపీజే ఇంపెక్స్ కంపెనీ మీదనే ఇక్కడ ప్రశ్నలు వినిపిస్తున్నా. రిజిస్ట్రేషన్ చేసిన సమయంలో పేర్కొన్న కంపెనీ చిరునామా.. కార్యాలయం చేస్తున్న కార్యకలాపాలు.. బ్యాంకు ద్వారా సాగించిన లావాదేవీలు.. ఆడిట్ వ్యవహారాలు.. లోన్ తీసుకున్నప్పుడు సమర్పించిన ఆస్తి పత్రాలు.. ఇలా అన్ని అంశాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.. ఒకవేళ పత్రాలలో పొందుపరచిన చిరునామాలలో కంపెనీ గనుక కార్యకలాపాలు సాగించలేదని తీరితే ఈ అంశం అత్యంత కీలకంగా మారుతుంది.కంపెనీ.. రుణం మంజూరు వంటి వాటికి పత్రాలు



జారీ చేసిన నేపథ్యంలో వాటికి ప్రభుత్వ ధృవీకరణలు ఉన్నాయా.. ఎటువంటి వాటిని అమలు చేశారు.. వాటి వెనుక ఉన్న రికార్డులు ఏమిటి.. అనే అంశాల మీద పోలీసులు వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.. ఒకవేళ ఆ పత్రాలు నకిలీవి అయితే.. అప్పుడు ఏం చర్యలు తీసుకోవాలో కూడా పోలీసులు ఆలోచిస్తున్నారు..

టిఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గా సిద్ధంశెట్టి సాజన్...

అభినందనలు తెలిపిన నాయకులు...

బెల్లంపల్లి (డికే చాటింపు)తెలంగాణ ఉద్యమ నేపథ్యం నుంచి ప్రజా జీవితంలో తనదైన ముద్ర వేస్తూ,టి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా సిద్ధం శెట్టి సాజన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా టి ఆర్ ఎస్ నాయకులు సాజన్ కు అభినందనలు తెలిపారు. సాజన్ ముందునుండి కల్వకుంట్ల కవిత తో వున్నారని, కవిత గెలుపుకు ఎంతో కృషి చేసాడని నాయకులు అన్నారు. అటువంటి నాయకునికి సరియైన పదవి వచ్చిందని అంటున్నారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిస్తూ తెలంగాణ ప్రజల గొంతుకగా నిలవాలని ఆకాంక్షించారు.



హనుమకొండలో ఎల్ అండ్ టీ ఫైనాన్స్ గోల్డ్ లోన్ శాఖ ప్రారంభం



హనుమకొండ డీకే చాటింపు నవంబర్ 03హనుమకొండ నగరంలోని ఇందిరానగర్ సర్కిల్ ఎన్జీవోస్ కాలనీ రోడ్డులో ఎల్ అండ్ టీ ఫైనాన్స్ (గ్రూ ఖీఅఱుఅఎవ) సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గోల్డ్ లోన్ శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రావుల శేషు కుమార్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, బంగారు ఆభరణాలపై రుణ సదుపాయాలను సులభతరంగా అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా పారదర్శకమైన సేవలు అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్.అండ్ టీ బిజినెస్ హెడ్ శ్రీకాంత్ నాయర్,సౌత్ హెడ్ శివలింగప్పజోనల్ హెడ్, బుత్ర నాగేందర్,టెరిటరీ మేనేజర్ అడెపు నరేష్ ఇందిరానగర్ బ్రాంచ్ మేనేజర్ యారా నాగయ్య సిబ్బంది ఉడుత రంజిత్, విక్రమ్ లడే, శ్రవంతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు

పెంచాలి : జనగామ కలెక్టర్

జనగామ/లింగాల ఘనపురం నవంబర్ 3డీకే చాటింపు జిల్లా ప్రతినిధి జనగామ జిల్లా లింగాల గణపురం మండలం నవాబుపేట గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు.మంగళవారం ఈ సందర్భంగా 7వ తరగతి గదిలో విద్యార్థులకు సైన్స్ పాఠ్యాంశాన్ని,
10వ తరగతి గదిలో గణిత పాఠాలను స్వయంగా బోధించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు ఆసక్తికరమైన పద్ధతుల్లో బోధించాలని,పాఠశాలలో పరిశుభ్రత, మౌలిక సదుపాయాల నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.వారి వెంట జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గంటకు 12 నిమిషాలు మాత్రమే యాడ్స్



టీవీ ప్రసార సంస్థలకు ట్రాయ్ ఆదేశాలు జారీ
ఆదాయం తగ్గి మనుగడ కష్టమవుతుందని టీవీ చానళ్ల యాజమాన్యాల ఆందోళన

చెన్నై, : టెలివిజన్ ప్రసారాల కంటెంట్‌ని నియంత్రించే ప్రయత్నంలో భాగంగా టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా(ట్రాయ్) టెలివిజన్ ప్రసార సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. గంటకు 12 నిమిషాలకు మించి వ్యాపార ప్రకటనలను ప్రసారం చేయరాదన్న నిబంధనకు తప్పనిసరిగా కట్టుబడి ఉండాలని ట్రాయ్ ఆదేశించింది. ఈ వ్యవహారం కోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పటికీ పరిమితి నిబంధనను అమలు చేయాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ నిబంధన ఇప్పటికీ అమల్లో ఉందని, దీన్ని ప్రసార సంస్థలు పాటించక తప్పదని ట్రాయ్ అధికారి ఒకరు తెలిపారు. టీవీ ప్రసార సంస్థలపై కఠిన చర్యలు వద్దని మాత్రమే ఢిల్లీ హైకోర్టు ఆదేశించి స్టే ఇచ్చిందే తప్ప గంటకు 12 నిమిషాల వ్యాపార ప్రకటనల పరిమితిపై ఎటువంటి స్టే ఇవ్వలేదని ఆ అధికారి చెప్పారు. ట్రాయ్ నిబంధనల ప్రకారం కూడా గంటకు 10 నిమిషాల వాణిజ్య ప్రకటనలు, మరో 2 నిమి షాలు సొంత చానెల్ ప్రచారానికి సంస్థలు సమయం కేటాయించాల్సి ఉంటుంది. ట్రాయ్ కొత్త నిబంధనలు టెలివిజన్ ప్రసార మీడియాకు చెందిన ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపుతుందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ గణాంకాలు సూచిస్తున్నాయి. చందాలు, వాణిజ్య ప్రకటనల ఆదాయం పైనే కంపెనీలు మనుగడ సాగిస్తున్నాయి. ఇలాంటి సమయంలో వాణిజ్య ప్రకటనల సమయాన్ని తగ్గించడం వల్ల ఆదాయం మరింత పడిపోతుందని సీనియర్ బ్రాడ్‌కాస్టింగ్ ఎగ్జిక్యూటివ్ ఒకరు ఆందోళన వ్యక్తం చేశారు.

25 ఎకరాలు కేటాయించేందుకు ప్రభుత్వం అనుమతి

తిరుమల, : కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి వైభవాన్ని ఈశాన్య భారతదేశంలో మరింత విస్తరించే దిశగా కీలక ముందడుగు పడింది. గువాహటి నగరంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రం నిర్మాణం సాకారం కానుంది. అస్సోంలో అద్భుత దేవాలయ నిర్మాణానికి అక్కడి ప్రభుత్వం సహకారం అందించనుంది. ఆలయ నిర్మాణానికి తొలుత నిర్ణయించిన 10.8 ఎకరాల భూమికి బదులుగా 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం నిర్ణయించింది. అస్సాం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన సంప్రదింపుల అనంతరం ఈ కీలక నిర్ణయం వెలువడిం ది. గువాహటి సమీపంలోని కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో 10.8 ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం గతంలోనే అంగీకారం తెలిపింది. అయితే డిసెంబర్ 7న అస్సాం ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి కేకే ద్వివేది టీటీడీ చైర్మన్‌కు లేఖ రాస్తూ గువాహటిలోని గర్భుక్ ప్రాంతంలో ఇప్పటికే ఉన్న శ్రీవారి ఆలయం మరియు సాంస్కృతిక సముదాయం నిర్వాహకుల సూచనలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో టీటీడీ శ్రీ వేంకటేశ్వర ఆలయం నిర్మిస్తే, అక్కడ ఉన్న ఆలయ ప్రయోజనాలకు భంగం కలగవచ్చని వారు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని అస్సాంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సిల్చార్ లేదా డిబ్రూగఢ్ నగరాల్లో ఏర్పాటు చేయాలని అస్సాం సీఎం అదనపు ప్రధాన కార్యదర్శి సూచించారు. ఈ విషయా న్ని టీటీడీ చైర్మన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన ఈనెల 18న అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వ శర్మకు లేఖ రాశారు. దేశంలోని ప్రతి రాష్ట్రం మరియు కేంద్రపాలిత ప్రాంతంలో కనీసం ఒక శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని స్థాపించడం ద్వారా హిందూ సనాతన ధర్మం, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి మహిమను విస్తరించాలన్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు టీటీడీ నిబద్ధతగా ఆ లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కొత్త రాజధాని అమరావతిలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 25 ఎకరాల భూమిని కేటాయించిన విషయాన్ని అస్సాం ముఖ్యమంత్రికి గుర్తు చేస్తూ, సిల్చార్ లేదా డిబ్రూగఢ్ బదులుగా అస్సాం రాజధాని గువాహటిలోనే టీటీడీకి 25 ఎకరాల భూమి కేటాయించాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈశాన్య భారతదేశానికి గువాహటి ప్రధాన కేంద్రంగా ఉన్నందున, భక్తుల సౌకర్యాలు, నిత్య అన్నదానం వంటి ధార్మిక కార్యక్రమాలతో కూడిన దివ్యక్షేత్రాన్ని ఏర్పాటు చేయడానికి సుమారు 25 ఎకరాల భూమిని కేటాయించాలని సిఫార్సు చేశారు. అస్సాం ప్రభుత్వం ఆర్థిక సహకారం కూడా అందించాలని ఏపీ సీఎం తన లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేసిన సూచనలకు సానుకూలంగా స్పందించిన అస్సాం ముఖ్యమంత్రి గువాహటిలోనే టీటీడీకి 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. అలాగే ప్రతిపాదిత ప్రాజెక్టు అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కూడా అందించేందుకు అంగీకరిం చారు. ఈ అంశాన్ని సౌహార్దపూర్వకంగా పరిష్కరించినందుకు ఆంధ్ర ప్రదేశ్ , అస్సాం రాష్ట్రాల ముఖ్యమంత్రులకు టీటీడీ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. భూమి కేటాయింపునకు సంబంధించిన విధివిధానాలను పూర్తి చేసి,ఈశాన్య భారతదేశంలో తొలి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించేందుకు అస్సాం ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటామని తెలియజేశారు.

సరిహద్దులు దాటుతున్న సబ్సిడీ బియ్యం..!

జయశంకర్ భూపాలపల్లి.: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకం స్మగ్లర్లకు వరంలా మారింది. సబ్సిడీ బియ్యం సరిహద్దులు దాటుతున్న రాష్ట్ర సరిహద్దుల్లోని అధికారుల్లో చలనం లేదు. కాళ్ళు లేని బియ్యం స్మగ్లర్ యదేచ్ఛగా పేదల బియ్యంను లారీల్లో తరలిస్తున్న కండ్లున్న అధిక్షరులకు కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పిడిఎస్‌రైస్ అక్రమ సరఫరాలో సమూల మార్పులు తీసుకొచ్చిన అక్రమ వ్యాపారం మాత్రం ఆగడం లేదు. పొరుగు రాష్ట్రాల్లో దొడ్డు బియ్యానికి ఎక్కువ డిమాండ్ ఉండడంతో ఇంతకాలం స్మగ్లర్లు ఇష్ట రాజ్యాంగా నడిపింది. అయితే రేషన్ షాపుల ద్వారా దొడ్డు బియ్యానికి బదులుగా సన్నబియ్యం సరఫరా చేసినట్లయితే లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుంటారని భావించింది రాష్ట్ర ప్రభుత్వం. ఇందులో భాగంగా సన్న బియ్యం సరఫరాచేయడం మొదలుపెట్టింది. ఆహార భద్రతల కార్డులు ఉన్నవారికి సన్న బియ్యం సరఫరా చేస్తుండడంతో అవి దారి మళ్లే అవకాశం ఉండదని వేసిన అంచనాలు మహారాష్ట్రకు చెందిన ఒక బడా అక్రమ రేషన్ బియ్యం వ్యాపారి తలకిందుల చేసి ప్రభుత్వాన్ని బురిడీ కొట్టించాడు. గతంలో 18రూపాయలకు కిలో చొప్పున దొడ్డుబియ్యం కొనుగోలు చేసిన అక్రమ వ్యాపారస్తులు సన్నబియాన్ని మాత్రం 24రూపాయల చొప్పున కొనుగోలు చేస్తున్నట్టుగా సమాచారం. దొడ్డు బియ్యం స్మగ్లర్ల ద్వారా రవాణా కాగా ఇప్పుడు 40 శాతం వరకు పిడిఎస్ రైస్ అక్రమ రమణా అవుతున్నట్టుగా సమాచారం. సన్న బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీస్మగ్లింగ్ జరుగుతుందన్న సమాచారం అందుకున్న తెలంగా ణసివిల్ సప్లై విజిలెన్స్ విభాగం అధికారులు మొదట్లో దాడులు చేశారు.

సమాజం బాగుపడాలని





సమాజం పట్ల కొంతమంది ఎంతో బాధ్యతగా ఉంటారు. తమిళనాడు తిరుచ్చికి చెందిన విజయ్ కుమార్ అలాంటివారే. చనిపోయిన వారికి గౌరవం, జీవించి వున్న వారికి జ్ఞానం, సంస్కృతిని కాపాడడం ఆయన దినచర్యల్లో భాగం. ఒకే వ్యక్తి ఇన్ని రకాల పనులు చేయడం చూస్తే ఆశ్చర్యమేస్తుంది. కానీ విజయ్ కుమార్ దాన్ని సాధ్యం చేసి చూపిస్తున్నారు. ఆయన అడుగుజాడల్లో భార్య, కూతురు కూడా కలిసి నడవడం చూసి ఎంతోమంది స్ఫూర్తిని పొందుతున్నారు.
విజయ్ కుమార్‌కి 50 ఏళ్లు. ఆయన తన 25 ఏళ్ల నుండే పుస్తకాలు సేకరించడం, గ్రంథాలయం నిర్వహించడం విధిగా చేస్తున్నారు. పుస్తకాలు చదువుకోవాలనుకున్న వారికి ఉచితంగా వాటిని పంపిణీ చేస్తారు. గ్రంథాలయానికి వచ్చి చదువుకునే వారి దగ్గర నుండి కూడా ఏవిధమైన రుసుము వసూలు చేయరు. పుత్తూరులో ఈయన నిర్వహించే గ్రంథాలయంలో 25 వేల పుస్తకాలు ఉన్నాయి. పుస్తకాలని విజయ్ కుమార్ ఎంతలా ప్రేమిస్తారో ఆయన మాటలను బట్టే అర్థమవుతుంది. 'పుస్తకాలు లేని ఇల్లు కిటికీలు లేని గోడ వంటిది. తెరిచిన గ్రంథాలయాలు జైళ్ల గోడలను మూసి వుంచుతాయి. మంచి పుస్తకాలు చదవడం జ్ఞానాన్ని మెరుగుపరుచుకోవడంతో సమానం' వంటి మాటలు తరచూ విజయ్ కుమార్ అంటుంటారు. పుస్తక జ్ఞానాన్ని ప్రజలకు ఇంతలా చేరువ చేస్తున్న అతని కృషికి ప్రశంసలు, అవార్డులు కూడా దక్కాయి.
సాధారణంగా చనిపోయిన వారి ఇంటికి వెళ్లినా, శ్మశానం వరకు వెంట నడిచినా చాలా ఇళ్లల్లో గొడవ చేస్తారు. విజయ్ కుమార్ ఇంట్లో వాళ్లు మాత్రం అలా కాదు. ఆయన భార్య చిత్ర, కూతురు కీర్తన అనాథలకి అతను చేసే అంత్యక్రియల్లో భాగమవుతారు. రోడ్ల మీద, బస్టాండ్‌లు, రైల్వే స్టేషను, నదీతీరాల్లో అనాథలుగా పడిఉన్న శవాలకి విజయ్ కుమార్ ఎంతో శ్రద్ధగా చివరి క్రతువులు నిర్వహిస్తారు. కోవిడ్ సమయంలో కూడా కుటుంబ సభ్యులు కూడా దగ్గరికి రాని మృతదేహాలకు ఈ కుటుంబం అంత్యక్రియలు చేసింది. 'ఈ పని చేస్తున్నందుకు ఎంతోమంది నిందించారు. అయినా మా పని ఎప్పుడూమానలేదు' అని చిత్రచెబుతున్నారు. గ్రంథాలయం, అనాథశవాల అంత్యక్రియలు నిర్వహించే విజయ్ కుమార్‌కి తమిళ సంస్కృతి చిహ్నాలను కాపాడడం చాలా ఇష్టం. పురాతన వస్తు సముదాయాలు నిండిన ఆయన ఇల్లు ఒక చిన్నసైజు మ్యూజియంలా ఉంటుంది. దీనిగురించి ఆయన ఇలా అంటున్నారు. 'తిరుచ్చిలోని అన్ని గ్రామాలు తిరుగుతాను. కొన్ని సార్లు జిల్లా నుండి బయటికి కూడా వెళతాను. నేను సేకరించిన వస్తువులను తమిళం, ఇంగ్లీషు భాషల్లో డాక్యుమెంటరీ కూడా చేశాను. పరిశోధనల కోసం కాలేజీ విద్యార్థులు ఇక్కడికి వస్తుంటారు. పురాతన కాలంలో వాడిన నాగళ్లు, మట్టి కుండలు, ధాన్యం సేకరణ వస్తువులు, వెదురుబుట్టలు, వ్యవసాయరంగంలో వాడే వివిధ పనిముట్లు, నాణేలు, కరెన్సీ కాగితాలు వంటి వన్నీ సేకరిస్తాను' అని విజయ్ కుమార్ చెప్పారు.న్యాయవాద వృత్తిలో ఉన్న చిత్ర, ఎల్ఎల్‌బి చదువుతున్న కీర్తన తమ బిజీ లైఫ్‌లో కూడా విజయ్ కుమార్‌కి అండగా నిలవడం వెనుక ఒకే ఒక్క ఉమ్మడి లక్ష్యం దాగుంది. అది సమాజం పట్ల బాధ్యతగా ఉండడం.

భారీగా వీసాల రిజెక్ట్...



న్యూఢిల్లీ, : అగ్రరాజ్యం అమెరికా వెళ్లాలి.. డాలర్లు సంపాదించాలి అనేది ఒకప్పుడు సంపన్నుల కల.. కానీ ఇప్పుడు మధ్య తరగతి వారు కూడా అమెరికా వెళ్తున్నారు. అయితే డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక సీన్ మారిపోయింది. వీసా ఆంక్షలు, నిబంధనలతో అమెరికా వెళ్లేందుకు చాలా మంది వెనుకాడుతున్నారు. అయితే ట్రంప్ రాకముందు కూడా పరిస్థితి ఇలాగే ఉంది. 2024లో ప్రపంచ దేశాలకు చెందిన చాలా వీసాలు తిరస్కరణకు గురయ్యాయి. 2024లో అమెరికా బీ1/బీ2 వీసాలు (బిజినెస్, టూరిజం) తిరస్కార రేట్లు ప్రపంచవ్యాప్తంగా భిన్నంగా ఉన్నాయి. లైచెన్‌స్టీన్, మొనాకో వంటి దేశాల్లో 0%తోపాటు, భారత్ 16.32%తో మధ్యస్థ స్థాయిలో ఉంది. ఈ డేటా ఆర్థిక స్థితి, రాజకీయ సంబంధాలు, ఇమ్మిగ్రేషన్ రిస్క్‌లపై ఆధారపడి ఉంది.చాలా అధిక ఆదాయ దేశాలు తక్కువ తిరస్కారాలు ఎదుర్కొన్నాయి. ఇవి స్థిరమైన ఆర్థిక వ్యవస్థలు, తక్కువ ఇమ్మిగ్రేషన్ రిస్క్ కలిగి ఉన్నాయి. తక్కువ ఆదాయ దేశాల వీసాలు ఎక్కువగా తిరస్కరణకు గురయ్యాయి. లైచెన్‌స్టీన్, మొనాకో, నార్త్ కొరియా కు చెందిన ఒక్క వీసా కూడా ఆమోదం పొందలేదు. యూఏఈ 1.46 శాతం, జపాన్ 5.76 శాతం, సౌదీ అరేబియా 7.89 శాతం వీసాలు తిరస్కరణకు గురయ్యాయి.భారత్ 16.32%తో 18వ స్థానంలో ఉంది. యూరప్ దేశాలు (ఫ్రాన్స్ 8.50%, జర్మనీ 10. 02%) కంటే ఎక్కువ కానీ చైనా (25.37%), పాకిస్తాన్ (45.65%) కంటే మెరుగు. భారతీయుల్లో ఐటీ ప్రొఫెషనల్స్, విద్యార్థులు ఎక్కువగా అప్లై చేస్తున్నారు. డాక్యుమెంట్లు, ఆర్థిక నిరూపణలు బలంగా ఉంటే నక్సెస్ రేటు పెరుగుతుంది. సంఘర్షణలు, పేదరికం, ఇమ్మిగ్రేషన్ చరిత్ర కారణంగా కొన్ని దేశాల్లో 50% మించి తిరస్కారాలు జరిగాయి. ఇరాన్ 55.54 శాతం, కెనడా 56.35 శాతం, ఆఫ్గానిస్తాన్ 48.89 శాతం, నైజీరియా 46.51 శాతం, పాకిస్తాన్ 45.65 శాతం వీసాలు తిరస్కరణకు గురయ్యాయి. కెనడా వంటి అధిక ఆదాయ దేశం కూడా అధిక రేటు ఉండటం ఆశ్చర్యకరం హెచ్?1బీ వీసాలపై యూఎస్‌కు వెళ్లి బీ1/బీ2 అప్లై చేసే ట్రెండ్ కారణం.వీసా ఇస్తే అమెరికాలోనే స్థిరపడతారనే అనుమానం(భారత్, చైనా వంటి దేశాల్లో ఎక్కువ). ఉద్యోగం, ఆదాయం నిరూణ లేకపోవడం, అసంపూర్ణ పత్రాలు, పారికార్డులు, యుద్ధాలు, అస్థిరణ(ఆఫ్గాన్, ఇరాన్) తదితర కారణాలతో అమెరికా వీసాలు తిరస్కరిస్తోంది. స్విట్జర్లాండ్, సింగపూర్ వంటి దేశాలు తక్కువ రేట్లు కలిగి ఉంటే, భారతీయులు బలమైన టైస్ (ఫ్యామిలీ, జాబ్) చూపించాలి.ఈ డేటా అమెరికా వీసా పాలసీల ప్రపంచ డైనమిక్స్‌ను తెలియజేస్తుంది. భారత్ మెరుగైన స్థానంలో ఉన్నప్పటికీ, మరింత చైతన్యం అవసరం.

ఇండియా వైపు అమెరికన్ కంపెనీలు

ఒకప్పుడు అమెరికా కంపెనీలు భారతదేశంలో పెట్టుబడి పెట్టడానికి అంతగా ఆసక్తిని చూపించేవి కాదు. ఒకవేళ పెట్టుబడులు పెట్టినప్పటికీ అనేక రకాల షరతులతో ఇక్కడికి వచ్చేవి. మనదేశంలో స్థిరమైన ప్రభుత్వాలు ఏర్పడకపోవడం వల్ల విదేశీ పెట్టుబడిదారులలో నమ్మకం ఉండేది కాదు. దీంతో కంపెనీలు ఏర్పాటు కాకపోవడంతో దేశానికి అంతగా ఆదాయం ఉండేది కాదు. 2014 నుంచి ఇప్పటివరకు దేశంలో స్థిరమైన ప్రభుత్వాలు ఏర్పడటం వల్ల పెట్టుబడిదారుల్లో నమ్మకం కలిగింది. దీనికి తోడు ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాలు కంపెనీలకు అనుకూలంగా ఉంటున్నాయి. ముఖ్యంగా అమెరికన్ కంపెనీలు భారతదేశంలో భారీగా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయి.అమెరికన్ కంపెనీలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడం ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ కు ఏ మాత్రం ఇష్టం లేదు. అందువల్లే భారత్ మీద నిత్యం చిమ్ముతూనే ఉన్నాడు. భారతదేశంలో పెట్టుబడులు పెట్టకుండా అమెరికా కంపెనీలను నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నాడు. 145 కోట్ల వినియోగదారుల మార్కెట్ ఉన్న భారతదేశంలో పెట్టుబడులు పెట్టకపోతే తమకు లాభాలు రావని అమెరికన్ కంపెనీలు భావించి.. మనదేశంలో భారీగా పెట్టుబడి పెడుతున్నాయి. మైక్రోసాఫ్ట్ నుంచి మొదలు పెడితే అమెజాన్ వరకు అన్ని కంపెనీలు భారతదేశానికి క్యూ కడుతున్నాయి.అమెజాన్ ఇప్పటికే భారత దేశంలో విస్తృతంగా వ్యాపార కార్యకలాపాలు సాగిస్తోంది.. మరో మూడు లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడానికి ఆ కంపెనీ ముందుకు వచ్చింది. మైక్రోసాఫ్ట్ కూడా 1,50,000 కోట్లతో పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చింది. గూగుల్ కూడా అత్యంత విలువైన డాటా సెంటర్లను ఏర్పాటు చేస్తోంది. భవిష్యత్తు కాలంలో ఇంకా ఎక్కువ స్థాయిలో కార్యకలాపాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని గూగుల్ ప్రకటించింది.. వాస్తవానికి ఈ మూడు సంస్థలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి ముందు.. ఆ కంపెనీ ప్రతినిధులను ట్రంప్ కలిశాడు.. మనదేశంలో పెట్టుబడులు పెట్టకుండా నిలిపివేయడానికి ప్రయత్నించాడు. కానీ ఆ కంపెనీలు ఏమాత్రం అందుకు ఒప్పుకోలేదు.అమెరికన్ కంపెనీలు భారతదేశంలోకి విపరీతంగా పెట్టుబడులు పెడుతున్న నేపథ్యంలో ట్రంప్ ఏమాత్రం సహించలేకపోతున్నాడు. భారతదేశం మీద ఏదో ఒక రకంగా విమర్శలు చేస్తూనే ఉన్నాడు.. అమెరికన్ కంపెనీలను తీవ్రస్థాయిలో తప్పుపడుతున్న ట్రంప్.. తన రియల్ ఎస్టేట్ కంపెనీ ద్వారా ఇండియాలోనే పెట్టుబడులు పెడుతుండడం విశేషం. ఇప్పటికే హైదరాబాదులో ట్రంప్ టవర్స్ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని మొదలుపెట్టాడు అమెరికా అధ్యక్షుడు.
భవిష్యత్ కాలంలో తన వ్యాపారాన్ని ఇంకా పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. కానీ అమెరికన్ కంపెనీలను మాత్రం నిలువరిస్తున్నాడు.ట్రంప్ కు షాక్ ఇస్తూ అమెరికన్ కంపెనీలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడం వల్ల.. ఆర్థిక రంగం సమూల మార్పులకు గురవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం భారత్ ప్రపంచ ఆర్థిక శక్తులలో నాలుగో స్థానంలో ఉంది. ఇదే స్థాయిలో అమెరికన్ కంపెనీలు పెట్టుబడులు పెడితే నాలుగో స్థానం నుంచి మూడో స్థానానికి చేరుకునే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఒకప్పుడు చైనా సహాయంతో రష్యా స్థానాన్ని అమెరికా లాగేసుకుందని.. అయితే ఇప్పుడు చైనా ను అమెరికా నమ్మదని.. అమెరికాను కూడా చైనా నమ్మదని ఆర్థిక విశ్లేషకులు అంటున్నారు.. పైగా చైనాలో తన పెట్టుబడులను వెనక్కి తీసుకోవడానికి అమెరికా ఇష్టపడదని.. చైనాలో నియంతృత్వ ప్రభుత్వం ఉండడంతో అమెరికా కంపెనీలు ప్రత్యామ్నాయంగా భారత్ వైపు చూస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. పైగా భారత దేశంలో 145 కోట్ల జనాభా ఉన్న నేపథ్యంలో అమెరికన్ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెడుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. మరో వైపు మెరికా భారతదేశంపై వాణిజ్య ఒత్తిడి పెడుతున్నప్పటికీ, దాని సొంత ఆర్థిక?సాంకేతిక క్షేత్రాలు నష్టపోతున్నాయి. ట్రంప్ విదేశాంగ విధానం విఫలమనే ఆరోపణలు ఎదుగుతున్నాయి. భారత్‌తో పోలిస్తే, ఇజ్రాయెల్, రష్యా, గూగుల్ వంటి శక్తులు భారత్‌తో భాగస్వామ్యాలు పెంచుతున్నాయి.భారత్‌పై అదనపు సుంకాలు విధించి, వ్యవసాయ ఎగుమతులను (ముఖ్యంగా బియ్యం) నిరోధించాలని అమెరికా ప్రయత్నిస్తోంది. ఈ చర్యలు అక్కడి రైతులను కూడా ఆగ్రహపరుస్తున్నాయి. పాకిస్తాన్‌తో సన్నిహితత్వం కలిగి ఉండటం వల్ల ట్రంప్ విదేశ విధానం ప్రశ్నార్థకమవుతోంది, దీనికి నోబెల్ బహుమతి వ్యామోహం కూడా కారణంగా చెబుతున్నారు.గూగుల్ 2029 నాటికి భారత్‌లో 70 మిలియన్ డాలర్ల పెట్టుబడితో డేటా సెంటర్ నిర్మిస్తానని ప్రకటించింది. భారత్ డేటా సెంటర్ల ర్యాంకింగ్‌లో 14వ స్థానంలో ఉంది, అమెరికా, రష్యా, చైనా ముందున్నాయి. ఆసియా నిపుణులపై అమెరికా పరిమితులు వల్ల భారతీయులు కెనడా, ఆస్ట్రేలియా, యూకే వైపు మళ్లుతున్నారు. మైక్రోసాఫ్ట్ కూడా ఇలాంటి ప్రణాళికలు ప్రకటించింది, దీనివల్ల భారత్‌లో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి.ఇజ్రాయెల్ భారత్‌తో రక్షణ ఒప్పందం కుదుర్చుకుంది. దేశంలోనే ఆయుధాల తయారీకి ముందుకు వచ్చింది. స్థానిక సంస్థలతో కలిసి ఈ ప్రాజెక్టులు అమలు చేస్తారు, దీనివల్ల పాకిస్తాన్, టర్కీలకు షాక్ ఇచ్చారు. అమెరికా ఈ అభివృద్ధిని ఎలా తీసుకుంటుందనే ఆందోళన పెరిగింది. రష్యా కూడా ఆయుధ తయారీలో భారత్‌తో సహకారం పెంచుతోంది.అమెరికా పాకిస్తాన్‌తో క్రిటికల్ మినరల్స్ ఒప్పందం చేసుకుంది, గనుల నుంచి వనరులు త్వరగా వెలికితీయాలని ప్రణాళికిస్తోంది. భారత్‌పై టారిఫ్‌లు వేస్తున్నప్పుడు, పాకిస్తాన్‌లో పెట్టుబడులు పెంచడం వివాదాస్పదంగా మారింది.

రెండో బిడ్డ ఉంటే ప్రభుత్వ ప్రోత్సహకం

విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఆంధ్రప్రదేశ్ లో ఇకపై రెండో శిశువుకు జన్మనిస్తే ప్రోత్సాహకాలు ఇవ్వాలని చంద్రబాబు ప్రభుత్వం యోచిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లో జనాభా తగ్గుతుండటంతో ఈ రకమైన నిర్ణయాన్ని త్వరలోనే చంద్రబాబు తీసుకుంటారని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. దేశంలోనే కాదు.. ఏపీలోనూ అందులో దక్షిణాది రాష్ట్రాల్లో గత కొన్నిరోజులుగా జనాభా సంఖ్య తగ్గుతూ వస్తుంది. దీంతో ఏపీ ప్రభుత్వం రెండో బిడ్డను కంటే ప్రోత్సాహకాలు ఇచ్చే యోచనలో ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ లో వృద్ధుల జనాభా పెరగడంతో పాటు సంతానోత్పత్తి రేటు తగ్గుదల ఆందోళన కలిగిస్తుంది.ఇదే విషయాన్ని చంద్రబాబు పదే పదే అనేక బహిరంగ సభల్లో ప్రస్తావిస్తున్నారు. ప్రతి వారు ఇద్దరు లేదా ముగ్గురు సంతానాన్ని కలిగి ఉండాలని చెబుతూ వస్తున్నారు. అయితే పెరుగుతున్న ఖర్చులు, ఆర్థిక భారం దృష్ట్యా చాలా మంది సింగిల్ శిశువుకే పరిమితమవుతున్నారు. దీంతో పాటు సంతాన సాఫల్యత పెంచేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఫెర్టిలిటీ సెంటర్లను కూడా ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంలో ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. జనాభా నియంత్రణ నుంచి జనాభా సుస్థిరత వైపు ప్రభుత్వ పాలసీని మార్చుకుని చంద్రబాబు ఆ దిశగా త్వరలోనే కీలక ప్రకటన చేయనున్నారని తెలిసింది. ఆంధ్రప్రదేశ్‌లో జనాభా సంక్షోభం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు ఆందోళనకరంగా పడిపోవడంతో, భవిష్యత్తులో తలెత్తే తీవ్ర పరిణామాలను నివారించేందుకు ప్రభుత్వం కీలక చర్యలకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఫ్రాన్స్, హంగేరీ వంటి దేశాల్లో అమలు చేస్తున్న తరహాలో 'రెండో బిడ్డను కనేవారికి' ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు ఓ అధికారి వెల్లడించారు. ఇటీవల అమరావతిలో
జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో ఈ ఆందోళనకరమైన గణాంకాలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ బయటపెట్టారు. జాతీయ సగటు 28.4 ఏళ్లతో పోలిస్తే, ఏపీలో సగటు వయసు 32.5 ఏళ్లుగా ఉందని, ఇది రాష్ట్రం వేగంగా వృద్ధాప్యం వైపు వెళ్తోందనడానికి సంకేతమని ఆయన వివరించారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 1.5కు పడిపోయిందని, ఇది సాధారణంగా ఉండాల్సిన 2.1 కంటే చాలా తక్కువని తెలిపారు.

మండలి కోసం వడపోతలు షురూ!



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ శాసన మండలి లో గవర్నర్ కోటాకు చెందిన రెండు సభ్యుల పదవీకాలం ముగియడంతో కొత్త నియామకాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. ఇప్పటివరకు ఈ స్థానాల్లో కొనసాగిన పందుల రవీంద్ర , జకియా ఖానం పదవీకాలం ముగియడంతో ఖాళీలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ (ఈ రెండు స్థానాలను భర్తీ చేసే అవకాశం ఉండటంతో పలువురు నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాల కోసం పార్టీలోనే తీవ్ర పోటీ నెలకొన్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో టికెట్ దక్కని నాయకులు, పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు, పార్టీ కోసం త్యాగం చేసిన వారు, సామాజిక సమీకరణాల్లో కీలక పాత్ర పోషించే నేతలు తమ పేర్లను పరిశీలించాలని అధిష్ఠానాన్ని కోరుతున్నట్లు సమాచారం. సామాజిక వర్గాల సమతుల్యతను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకునే అవకాశముందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. మిత్రపక్షాలకు ఈ స్థానాలను కేటాయించకుండా రెండింటినీ టీడీపీనే భర్తీ చేస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే సంకేతాలు ఇచ్చినట్లు రాజకీయ చర్చ సాగుతోంది. దీంతో పార్టీ అంతర్గతంగా పోటీ మరింత పెరిగింది. ఎవరికీ అవకాశం దక్కుతుందన్న అంశంపై నాయకుల్లో ఉత్కంఠ నెలకొంది.ప్రస్తుతం అసెంబ్లీలో టీడీపీకి స్పష్టమైన మెజారిటీ ఉంది. దీంతో ప్రభుత్వానికి అవసరమైన బిల్లులు సులభంగా ఆమోదం పొందుతున్నాయి. అయితే శాసన మండలిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. అక్కడ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ప్రభుత్వానికి ప్రతి అంశంలో సవాళ్లు ఎదురవుతున్నాయి. కొన్ని కీలక బిల్లులపై మండలిలో తీవ్ర చర్చలు జరగడంతో పాటు ప్రభుత్వానికి ఆశించిన ఫలితాలు రాకపోయిన సందర్భాలు కూడా ఉన్నాయిఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొన్ని కీలక బిల్లులు శాసన మండలిలో ఆశించిన విధంగా ఆమోదం పొందలేదు. పార్టీ నేత తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించే ప్రతిపాదనతో తీసుకొచ్చిన బిల్లు మండలిలో నిలిచిపోయింది. అలాగే పీపీపీ విధానంలో కొన్ని మెడికల్ కాలేజీల నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించే అంశం కూడా తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ పరిణామాలు మండలిలో ప్రభుత్వ వాదనను మరింత బలంగా వినిపించే నాయకుల అవసరాన్ని టీడీపీ ముందుకు తెచ్చాయి. అందుకే సభలో దూకుడుగా వాదించే, ప్రతిపక్ష విమర్శలకు సమర్థంగా సమాధానం చెప్పగల నాయకులను ముందుకు తీసుకురావాలనే ఆలోచనకు పార్టీ ప్రాధాన్యం ఇస్తోందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.ఈ వ్యూహంలో భాగంగానే శ్రీకాకుళం (కు చెందిన కావలి గ్రీష్మకు అవకాశం కల్పించారు. ఆమె పార్టీ తరఫున చురుకుగా వ్యవహరిస్తున్నప్పటికీ, మండలిలో మరింత దూకుడుగా వాదించే నాయకులు అవసరమనే అభిప్రాయం కొందరిలో వ్యక్తమవుతోంది. అందుకే ఈసారి బలమైన వాక్చాతుర్యం కలిగిన, ప్రతిపక్షంపై సమర్థంగా ఎదురుదాడి చేయగల నేతలను ఎంపిక చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఇదే సమయంలో సామాజిక సమీకరణాలు, పార్టీకి చేసిన సేవలు, భవిష్యత్ రాజకీయ అవసరాలు వంటి అంశాలను కూడా టీడీపీ నాయకత్వం పరిగణనలోకి తీసుకుంటుందని తెలుస్తోంది. పార్టీకి విధేయతతో పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలనే అభిప్రాయం కూడా ఉంది. మొత్తంగా ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాల భర్తీ కేవలం నామినేషన్ ప్రక్రియ మాత్రమే కాకుండా, రాబోయే రాజకీయ వ్యూహాలకు కూడా కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది. అందుకే తుది ఎంపికపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.శాసన మండలిలో ఖాళీ అయిన.. రెండు స్థానాలను భర్తీ చేసే విషయంపై టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు మౌనంగా ఉన్నారు. ఈ రెండు సీట్లు కూడా గవర్నర్ కోటాలో భర్తీ చేసేవే కావడం గమనార్హం. ప్రస్తుతం కూటమి సర్కారుకు గవర్నర్ అనుకూలంగానే ఉన్న నేపథ్యంలో ప్రబుత్వం తీసుకునే నిర్ణయానికి పెద్దగా ఎలాంటి ఇబ్బందులు ఉండే అవకాశం లేదు. దీంతో ఎవరిని ఎంపిక చేసినా ఇట్టే వారు మండలిలో కూర్చుంటారు. దీంతో నాయకులు మరిన్ని ఆశలు పెట్టుకున్నారు. గతంలో తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఎంపిక వివాదం అయింది. సుప్రీంకోర్టు వరకు సాగింది. అయితే.. ఇలాంటి వివాదాలు ఏపీలో కనిపించడం లేదు. దీంతో బాబు నిర్ణయమే ఫైనల్ అన్నట్టుగా ఉంది. ఇది నాయకుల్లో మరిన్ని ఆశలు రేకెత్తిస్తోంది. అయితే.. తాజాగా సీనియర్ నాయకులతో సచివాలయంలో చంద్రబాబు భేటీ అయినా.. ఈ విషయంపై ఆయన ఎక్కడా స్పందించలేదు.

గ్రామ సేవకులకు పే స్కేల్ అమలు చేయాలి -సీఐటీయూ డిమాండ్



కొత్తపల్లి :గ్రామ రెవెన్యూ సహాయకుల కొత్తపల్లి మండల జనరల్ బాడీ సమావేశం మండల అధ్యక్షులు రవికుమార్ అధ్యక్షతన జరిగినది. సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.ఏసురత్నం గ్రామ సేవకుల సంఘం మండల అధ్యక్షులు కలాం భాష సిఐటియు మండల కార్యదర్శి దినేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో రెవెన్యూ పరిపాలన కు సహాయకులుగా పనిచేస్తూ గ్రామంలో భూములు రెవెన్యూ రికార్డులు పంటలు పన్నులు చెస్సులు ప్రకృతి విపత్తులు తదితర పనులలో రెవెన్యూ అధికారులకు సహాయం చేస్తూ గ్రామీణ సమాచారాన్ని మొత్తం అందిస్తున్నారు. తరతరాలుగా గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామ సేవకులకు నేటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదు . ప్రభుత్వం వెంటనే పే స్కేల్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు కేవలం 10500 రూపాయలతో కుటుంబాలను పోషించుకుంటూ నిత్యం ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి పాలకులు మారుతున్నారు గ్రామ రెవెన్యూ సహాయకుల జీవితాల్లో మాత్రం ఏ మాత్రం మార్పు లేదు. కొత్త ప్రభుత్వం వచ్చినప్పుడల్లా తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశతో ఎదురుచూస్తున్నారు. కానీ నిరాశకు గురి అవుతున్నారు. గ్రామ సేవకులకు కనీస వేతనాలు అమలు చేయాలి వీఆర్ఏలను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని సేవాకాలాన్ని పరిగణలోకి తీసుకొని ప్రమోషన్లు జీతం పెంచాలని డిఏవంటే ప్రయోజనాలు కల్పించాలని డిఎ వంటి ప్రయోజనాలు కల్పించాలి కుటుంబానికి రక్షణ కల్పించే పెన్షన్ అమలు చేయాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి అర్హత ఉన్న వీఆర్ఏలకు ఆ శాఖలో పదోన్నతులు కల్పించాలని వారి డిమాండ్ చేశారు తెలంగాణ మాదిరిగా వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి . ఈ.ఎస్.ఐ పిఎఫ్ ఆధ్వర్యంలో కల్పించాలి , ప్రమాద బీమా సౌకర్యం అమలు చేయాలి పదవీ విరమణ ప్రయోజనాలు అమలు చేయాలి పని భారాన్ని తగ్గించాలని వారు కోరారు అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న గ్రామ సేవకులకు గౌరవ వేతనం పేరుతో నిలువు దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు వెంటనే వేతనాలు పెంచి ఇతర సౌకర్యాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సలాం విజయుడు అమ్మని మద్దిలేటి ఈలమ్మ శంకర్ నాగన్న షాజహా మియాస ఓబులేసు నాగన్న మండలంలోని గ్రామ సేవకులు అందరూ ఈ సమావేశంలో పాల్గొన్నారు

దేవాలయాలపై దాడులను అపేలా చర్యలు తీసుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది

హైదరాబాద్: దేవాలయాలపై జరుగుతున్న దాడులను అపేలా చర్యలు తీసుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, ఈ చిచ్చును ఆపాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపైనే ఉందని ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరించారు.దిల్‌సుఖ్‌నగర్‌లోని సంతోషిమాత దేవాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..” ఒక సైకో, ఒక ఉన్మాది సంతోషిమాత దేవాలయంలో దాడి చేశాడు. ఈ దాడి మొదటిది కాదు, ఇప్పటికే 20 ఆలయాలకు పైగా దాడులు జరిగాయి. హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు, మన హృదయాలను గాయపరుస్తున్నారు.సీఎం కుర్చీలో కూర్చున్న రేవంత్ రెడ్డి ‘నా పేరు రేవంత్ రెడ్డి కాదు, రేవంతుద్దీన్’ అని చెప్పుకుంటున్నారు. మీరు మతం మార్చుకోండి, మాకేం అభ్యంతరం లేదు; కానీ, అన్ని మతాలను సమానంగా చూడాల్సిన బాధ్యత ఉందని మర్చిపోవద్దు.ధార్మిక సంస్థలలో మత ప్రబోధకుల ప్రోత్బలంతోనే ఈ దాడులు జరుగుతున్నాయి. హిందూ ధర్మం ప్రపంచానికే ఆదర్శం. ఇతర దేశస్థులు కూడా మన ధర్మాన్ని ఆచరిస్తున్నారు. నాగరికతను, మానవత్వాన్ని నేర్పించిన దేశం మన భారతదేశం. దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి శిక్షించడం మాత్రమే మా కోరిక కాదు. ఇలా చేయడానికి కారణమైన వారు, ప్రసంగాలతో రెచ్చగొట్టే వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను. చిన్న వయసు నుంచే పరమతంపై విద్వేషం నింపుతున్న ధోరణులను అరికట్టాలి. వాటిని ఆపకపోతే తీవ్ర నష్టం జరుగుతుంది.అగ్రగామి దేశం అమెరికాలో ట్విన్ టవర్స్‌ను సైతం ఈ ఉన్మాదం కూల్చివేసింది.

దీనిపై ప్రపంచమే ఆలోచిస్తోంది.మన పైలట్‌ను చంపి విమానాన్ని హైజాక్ చేసి ట్విన్ టవర్స్ ఉన్మాదాన్ని మళ్ళీ చేద్దామని ప్రయత్నిస్తే... మన భారతమాత ముద్దుబిడ్డ క్యాప్టెన్ స్మిత్ మచ్చర్ ప్రాణాలకు తెగించి పోరాడారు. ఒమన్ జాతీయుడైన కో-పైలట్‌కి తన మతంపై తనకు విశ్వాసం ఉండవచ్చు, కానీ పక్కవాడి విశ్వాసంపై దాడి చేసే అధికారం నీకెవరు ఇచ్చారా?ఎామా పేరుమీద జరుగుతున్న నరమేధాన్ని చూస్తున్నాం. ఇదే దిల్‌సుఖ్‌నగర్‌లో బాంబులు పేల్చింది ఎవరు? గోకుల్ చాట్, లుంబిని పార్క్ వద్ద నరమేధం సృష్టించింది ఎవరు? దాని వెనుక ఉన్నది ఎవరో మన కళ్ల ముందే చరిత్ర ఉంది.భారత జాతి ప్రశాంతతను కోరుకుంటుంది, పరమత సహనంతో ఉంటుంది. ఆ సహనాన్ని, ఓపికను పరీక్షించవద్దు అని హెచ్చరిస్తున్నా. ఈ దాడులను ప్రోత్సహించే వారిని సహించేది లేదు. అన్ని వర్గాల ప్రజల ప్రాణాలు, ఆస్తులు, విశ్వాసాలు కాపాడే బాధ్యత ప్రభుత్వానికి ఉంది. అలా చేయకుండా వారిని ప్రోత్సహిస్తే సరికాదు.”

వెంకటాపురంలో”శక్తి ”గర్జన 400 విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన

ఆత్మకూరు: మహిళలు, బాలికల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్‌పై ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ శక్తి అవేర్‌నెస్ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఆత్మకూరు డీఎస్పీ ఆర్. రామాంజి నాయక్ ఉత్తర్వులతో, ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో పాములపాడు ఏఎస్ఐ షేక్ నూర్ అహమ్మద్, ఉమెన్ హోంగార్డ్ సుప్రియ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ ఎం. వెంకట రమణ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినుల సహకారంతో సుమారు 400 మంది విద్యార్థినీ, విద్యార్థులకు శక్తి యాప్ వినియోగం, మహిళలు, బాలికల రక్షణకు అందుబాటులో ఉన్న సహాయ సేవలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శక్తి యాప్ వాట్సాప్ నంబర్ 7993485111, అత్యవసర సహాయం కోసం 112, 100, మహిళల సహాయం కోసం 181, సైబర్ నేరాలపై ఫిర్యాదులకు 1930, బాలల రక్షణ కోసం 1098 నంబర్లను వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే పోక్సో చట్టం, బాల్యవివాహాల నిరోధం, చిన్నారులపై జరిగే నేరాల నివారణపై విద్యార్థులకు వివరించారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు వివాహం చేయడం చట్టవిరుద్ధమని, ఇలాంటి ఘటనలు తెలిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.అదేవిధంగా ఫేక్ కాల్స్, అనుమానాస్పద లింకులు, ఎపికఐ ఫైల్స్‌ను మొబైల్‌లో ఓపెన్ చేయవద్దని, వాటి ద్వారా సైబర్ మోసాలు జరిగి ఆర్థిక నష్టం కలిగే అవకాశం ఉందని హెచ్చరించారు. సైబర్ నేరం జరిగిన వెంటనే 1930కు ఫోన్ చేయాలని సూచించారు. వన్‌స్టాప్ సెంటర్ సేవల ప్రాముఖ్యతను కూడా వివరించారు.విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆండ్రాయిడ్ ఫోన్లలో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని అత్యవసర పరిస్థితుల్లో దాని సేవలను ఎలా వినియోగించుకోవాలో అవగాహన కల్పించారు. మహిళలు, బాలికలను ఎవరైనా వేధింపులకు గురిచేస్తే భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు.అలాగే 18 సంవత్సరాల లోపు మైనర్ విద్యార్థులు మోటార్‌సైకిళ్లు నడపరాదని, తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ, మద్యం సేవించి వాహనం నడపవద్దని తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలని విద్యార్థులను కోరారు.విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని, చదువుపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని శక్తి టీం సిబ్బంది సూచించారు.

జేఎన్టీయూ లో రీసెర్చ్ ఎడ్యుకేషన్ అడ్వాన్స్మెంట్ కాంక్లేవ్

జేఎన్టీయూ యూనివర్సిటీలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసిన రీసెర్చ్ ఎడ్యుకేషన్ అడ్వాన్స్మెంట్ కాంక్లేవ్ ఇన్ హైదరాబాద్ పేరిట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పాటు సైయంట్ ఐటి కంపెనీ చైర్మన్ బివి మోహన్ రెడ్డి, జేఎన్టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డి, ఓ యు వీసీ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2047 రైసింగ్ తెలంగాణ ఏ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. విద్య అంటే కేవలం నేర్చుకోవడం కాదు, అది మన మెదడుకు ఇచ్చే శిక్షణ అని అన్నారు. వాస్తవ ప్రపంచంలో సమస్యలను పరిష్కరించడంతోపాటు టెక్నాలజీకి అనుగుణంగా ముందుకు వెళ్లాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యార్థులకు విద్యతో పాటు స్కిల్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్లను సైతం నిర్వహిస్తూ వారు డిగ్రీ పూర్తి చేసే లోపే ఇండస్ట్రీకి అనుగుణంగా తీర్చి దిద్దేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అదేవిధంగా ఈ అకాడమిక్స్ కు, ఇండస్ట్రీకి మధ్య ఉన్న గ్యాప్ ను ఫిల్ చేస్తూ ఈ రీచ్ ప్రోగ్రాం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు రెండు లక్షల జాబులను ఇచ్చామని రాబోయే రోజుల్లో కూడా ఇచ్చేలా పనిచేస్తున్నామని అన్నారు అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగము దొరకని వారి కోసం ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ఇండస్ట్రీ ఇంట్రాక్షన్ సైతం నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఉండే ఐటీ, పారిశ్రామిక అధిపతిలకు మినిస్టర్ శ్రీధర్ బాబు సూచనలు చేశారు గవర్నమెంట్ యూనివర్సిటీలో సి ఎస్ ఆర్ ఫండ్ కింద ఇంక్యుబేటర్ సెంటర్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం హైదరాబాద్ ఏ హబ్ ఆఫ్ ఎడ్యుకేషన్, రీసెర్చ్, ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ప్రెన్యూర్ షిప్ పేరిట రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించి అందరికీ పంపిణీ చేశారు. ఇలాంటి కాంక్లేవ్ నిర్వహించడం ద్వారా విద్యా వ్యవస్థలు మార్పు తీసుకుని రావడంతో పాటు విద్యార్థులకు అకాడమిక్స్ స్కిల్ పెంచడానికి కూడా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ యూనివర్సిటీలకు చెందిన వైస్ ఛాన్సలర్లతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహనతో పాటు ముందస్తు గుర్తింపే కీలకం

-పింక్ మారథాన్ ద్వారా ఆరోగ్య చైతన్యానికి పిలుపునిచ్చిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి : జిల్లా కలెక్టర్ జి. రాజకుమారిలు



నంద్యాల : రొమ్ము క్యాన్సర్‌పై మహిళల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స పొందేలా చైతన్యం తీసుకురావడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. రొమ్ము క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు శనివారం నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ నుంచి టెక్కె వ్యవసాయ మార్కెట్ యార్డ్ వరకు నిర్వహించిన పింక్ మారథాన్ ర్యాలీని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, కలెక్టర్ ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని, మహిళల్లో కనిపించే ముఖ్యమైన క్యాన్సర్‌లలో రొమ్ము క్యాన్సర్ ఒకటని, దీనిపై ప్రతి మహిళకు అవగాహన ఉండటం అత్యంత అవసరమన్నారు. కుటుంబ బాధ్యతలు, ఇంటి పనుల్లో నిమగ్నమై చాలామంది మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. రొమ్ము భాగంలో గడ్డలు, అసాధారణ నొప్పి, చర్మంలో మార్పులు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రతి గడ్డ క్యాన్సర్‌ను సూచించదని, అనవసర భయాలకు లోనుకాకుండా వైద్యుల సలహా తీసుకుని అనుమానాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. మహిళలు క్రమం తప్పకుండా స్వీయ పరిశీలన చేసుకోవడంతో పాటు, వైద్యుల సూచన మేరకు అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎంపీ కోరారు. భయం, బిడియంతో ఆరోగ్య సమస్యలను దాచిపెట్టకుండా కుటుంబ సభ్యులతో చర్చించి, అవసరమైన సమయంలో వైద్యులను సంప్రదించడం ద్వారా వ్యాధిని ముందస్తుగా గుర్తించి సకాలంలో చికిత్స పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసంలో భాగంగా మామోగ్రఫీ, సోనోమామోగ్రఫీ వంటి పరీక్షలకు రాయితీలు అందుబాటులో ఉన్నాయని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎంపీ బైరెడ్డి శబరి కోరారు.నంద్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు ఆధునిక వైద్య సాంకేతికత అందుబాటులో ఉందన్నారు. వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, ముందస్తు వైద్య పరీక్షల ప్రాధాన్యతపై మహిళలకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పింక్ మారథాన్‌లో మహిళా, పురుష వైద్యులు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు పింక్ క్యాప్‌లు ధరించి పెద్ద సంఖ్యలో పాల్గొనడం ద్వారా రొమ్ము క్యాన్సర్‌పై పోరాటానికి తమ సంఘీభావాన్ని చాటారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆరోగ్య పరిరక్షణ, సామాజిక బాధ్యత, ఐక్యతకు ప్రతీకగా ఈ కార్యక్రమం నిలిచిందన్నారు. పింక్ మారథాన్‌ను నిర్వహించిన వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు, ప్రజలకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా హాజరైన నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరికి జిల్లా యంత్రాంగం తరఫున కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఫ్లైట్‌లో దాడి ముందస్తు పథకమా?

న్యూఢిల్లీ, : ఫ్లైదుబాయ్ విమానంలో భారతీయ పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై దాడి జరగడం కలకలం రేపింది. అది కూడా కో పైలట్ ఈ పని చేయడం ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసింది. మచ్చర్‌పై దాడికి యత్నించిన కో-పైలట్ హమామ్ అల్-హమామికి సంబంధించి పలు కొత్త విషయాలు బయటకు వస్తున్నాయి. పలు నివేదికల ప్రకారం, అతడి పాత సోషల్ మీడియా అకౌంట్లు పరిశీలనలో అల్-ఖైదాతో సంబంధం ఉన్న వ్యక్తుల ఫోటోలు, ఇతర అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన సమాచారం లభించాయి. యూఏఈ అటార్నీ జనరల్ ఈ ఘటనపై ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఉగ్రదాడి, హైజాక్ కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.నివేదికల ప్రకారం, హమామ్ అల్-హమామీ ఒమన్‌కు చెందిన పౌరుడు. అతడు యూఏఈ లో జన్మించాడని కొన్ని నివేదికలు చెబుతుండగా.. అతని తండ్రి ఒమన్ పౌరుడని, తల్లి సిరియాకు చెందిన వ్యక్తి అని తెలిసింది. అతడు కొన్నేళ్లపాటు యూఏఈలో గడిపాడు. అతని పేరుతో ఉన్న లింక్డ్‌ఇన్ ప్రొఫైల్ ప్రకారం, ఒమన్ ఎయిర్‌లో దాదాపు ఏడేళ్లు పనిచేశాడు. ఆ తర్వాత రాయల్ ఎయిర్ మరోక్ తో అనుబంధం కలిగి ఉన్నాడు. ఆ తర్వాత ఫ్లైదుబాయ్‌లో కో-పైలట్‌గా చేరి సేవలు అందిస్తున్నాడు.024లో నిందితుడు, కో పైలట్ హమామ్ అల్ హమామీని ఒమన్ ఎయిర్‌లో ఫ్లైట్ ట్రైనింగ్ నుంచి తప్పించారు. తీవ్రవాద భావజాలం వల్ల ఆకర్షితుడు అవుతున్నాడని అతడిపై అనుమానం వచ్చింది. దాంతో తలెత్తిన భద్రతా పరమైన ఆందోళనలే అతడ్ని తొలగించడానికి కారణమని సమాచారం. అతడిని ఎయిర్‌లైన్ నుంచి పూర్తిగా తొలగించకుండా ఇతర, నాన్-ఫ్లయింగ్ బాధ్యతలు అప్పగించారని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. అయితే, ఆ సమయంలో అతని సమాచారాన్ని ఇతర ఎయిర్‌లైన్లు లేదా సంబంధిత దేశాల సంస్థలతో ఎంతవరకు పంచుకున్నారనే అంశంపై స్పష్టత లేదు. సీఎన్ఎన్ నివేదిక ప్రకారం, హమామ్‌కు సంబంధించిన సోషల్ అకౌంట్లలో కొన్ని అనుమానాస్పద ఫోటోలు, వీడియోలు లభించాయి. అందులో అల్-ఖైదాతో సంబంధం ఉన్న వ్యక్తులు కనిపిస్తున్నారు. ఒక వీడియోలో బోయింగ్ 737 మాక్స్ కాక్‌పిట్ నుంచి వేర్వేరు విమానాల రికార్డింగ్ కనిపిస్తుంది. వీడియో చివరలో అల్-ఖైదా మాజీ చీఫ్ ఐమన్ అల్-జవాహిరీ, 2009లో అఎం అధికారుల హత్యతో సంబంధం ఉన్న హుమామ్ ఖలీల్ అబూ-ములాల్ అల్-బలావీల ఫోటోలు ఉన్నాయని గుర్తించారు. ఈ పోస్టులపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ఆ తర్వాత సోషల్ మీడియా ప్రొఫైళ్లు తొలగించారు.నివేదికల ప్రకారం, మరొక సోషల్ పోస్ట్‌లో ఏఐ సాయంతో తయారు చేసిన ఒక ఫొటో ఉంది. అందులో మక్కా, మదీనా, జెరూసలేంలను ఒక మెరుస్తున్న గీతతో కలిపాడు. దీంతో పాటు మరణం, అవమానానికి సంబంధించిన పదాలతో ఉన్న ఒక కవిత ఉన్నాయి. ఈ పోస్టులకు ప్రమాదంతో నేరుగా సంబంధం ఉందో లేదో దర్యాప్తులో తేలనుంది.సీఎన్ఎన్ నిపుణుల ప్రకారం, హమామ్ పాత, ఇప్పుడు తొలగించిన సోషల్ మీడియా పోస్టులలో మహిళల పట్ల కఠినమైన అభిప్రాయాలు ఉన్నాయి. పెళ్లి తర్వాత భార్య ఉద్యోగం చేయకూడదని, నిఖాబ్ ధరించాలని భావిస్తున్నట్లు పేర్కొన్నాడు. మరికొన్ని పోస్టులలో పురుషులు, మహిళలు కలసి పనిచేసే వర్క్ స్పేస్ లను పూర్తిగా వ్యతిరేకించాడు. సీఎన్ఎన్ 2021, 2022 నాటి దాదాపు 3,000 తొలగించిన పోస్టులను విశ్లేషించారు. ఈ పోస్టుల ద్వారా అతని వ్యక్తిగత, మతపరమైన ఆలోచనలు ఉన్నాయి. అయితే ఒక వ్యక్తి సోషల్ మీడియా ఆలోచనలకు, ఒక నేర సంఘటనకు నేరుగా లింక్ ఉందా లేదా అనే కోణాల్లోనూ దర్యాప్తు జరుగుతోంది. 30 సెప్టెంబర్ 2026న ఫ్లైదుబాయ్ విమానం ఈజి1073 దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు వెళ్తుండగా కాక్‌పిట్‌లో ఇద్దరు పైలట్ల మధ్య గొడవ జరిగింది. కో పైలట్ హమామ్ అల్ హమామీ దాడిలో భారత కెప్టెన్ స్మిత్ మచ్చర్ గాయపడ్డారు. యూఏఈ అధికారిక సమాచారం ప్రకారం, ఈ ఘటన తర్వాత విమానాన్ని సౌదీ అరేబియాలోని తబుక్ ఎయిర్ పోర్ట్ వైపు మళ్

ఫాం హౌస్ సర్వేపై ఉత్కంఠ



హైదరాబాద్: కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్ భూముల అంశం కేంద్రబిందువుగా మారింది. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి, వెలికట్ట గ్రామాల పరిధిలో కేసీఆర్ ఫాంహౌస్‌ను ఆనుకుని ఉన్న భూముల సర్వే ప్రక్రియ పూర్తికావడం చర్చనీయాంశమైంది. రెవెన్యూ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఈ సమగ్ర సర్వే నివేదిక సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతికి చేరింది. దీంతో.. ప్రభుత్వం దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుందనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.కేసీఆర్ ఫాంహౌస్ లో అసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయని.. వాటిపై 30 రోజుల్లోగా సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఆదేశించారు. మర్కుక్ మండల పరిధిలోని భూముల లెక్కలు తేల్చాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం కదిలింది. ఎర్రవల్లి సర్వే నంబర్ 325 పరిధిలోని సుమారు 388 ఎకరాలు, వెలికట్ట సర్వే నంబర్ 271 భూములపై అధికారులు సర్వే నిర్వహించారు. శాటిలైట్ మ్యాపింగ్, జియో ట్యాగింగ్, డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సర్వే వంటి ఆధునిక పద్ధతులను ఉపయోగించి హద్దులను నిర్ధారించారు. ఈ సర్వేలో భాగంగా ఎర్రవల్లిలో 244 మందికి, వెలికట్టలో 118 మందికి పైగా నోటీసులు జారీ చేసి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు.ఈ సర్వే రాజకీయంగానే కాకుండా స్థానికంగానూ అనేక మలుపులు తిరుగుతోంది. ముఖ్యంగా శివారు వెంకటాపూర్ గ్రామస్థులు అధికారుల ముందుకొచ్చారు. తమ గ్రామానికి చెందిన సుమారు 180 ఎకరాల భూములు ఎర్రవల్లి సర్వే నంబర్ 325లో కలిసిపోయాయని, పాత రికార్డుల ఆధారంగా న్యాయం చేయాలని వారు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. మరోవైపు, దశాబ్దాలుగా ఆ భూములను సాగు చేసుకుంటున్న చిన్న సన్నకారు రైతులు తమ పట్టా పాస్‌బుక్కులు చూపించినప్పటికీ, ప్రభుత్వ తాజా నిర్ణయాలు తమను ఏ విధంగా ప్రభావితం చేస్తాయోనని ఆందోళన చెందుతున్నారు.పదేళ్లపాటు సీఎంగా ఉన్న కేసీఆర్ ఫాంహౌస్ చుట్టూ ఉన్న భూముల్లో ప్రభుత్వ, అసైన్డ్ భూములు అన్యక్రాంతమయ్యాయని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఒకవేళ ఈ సర్వే నివేదికలో భూ ఆక్రమణలు జరిగినట్లు లేదా నిబంధనలకు విరుద్ధంగా భూ బదలాయింపులు జరిగినట్లు తేలితే, అది కేసీఆర్‌తో పాటు బీఆర్ఎస్‌ను ఇరుకున పెట్టే అవకాశం ఉంది. అధికార కాంగ్రెస్ పార్టీ దీనిని రాజకీయ అస్త్రంగా మలుచుకుంటుంది. అయితే రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఈ సర్వే చేపట్టారని గులాబీ శ్రేణులు మండిపడుతున్నాయి. కలెక్టర్ అందజేయనున్న ఈ తుది నివేదికను ప్రభుత్వం పరిశీలించి ఎలాంటి చర్యలకు ఉపక్రమిస్తుందనేది ఆసక్తి రేపుతోంది. కేసీఆర్ కు నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఒకవేళ అదే జరిగితే రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు మరో మలుపు తిరిగే అవకాశముంది.

సెల్ఫ్ గోల్ రాజకీయంతో రేవంత్



హైదరాబాద్, : కాంగ్రెస్ పార్టీ మత రాజకీయాలను సరికొత్త కోణంలో ప్రమాదకరమైన ప్రయోగానికి తెరలేపింది. భారతీయ జనతా పార్టీ సుదీర్ఘకాలంగా నిర్మించుకుంటూ వస్తున్న హిందూత్వ ఓటు బ్యాంకుకు విరుగుడు కనిపెట్టే ఆత్రుతలో కాంగ్రెస్ నాయకత్వం సరికొత్త వివాదాలకు ఆజ్యం పోస్తోంది. గతంలో పార్లమెంట్‌లో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భగవాన్ శివుడి చిత్రాన్ని ప్రదర్శిస్తూ ప్రసంగించిన బాటలోనే.. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వేదికగా ఆర్య-ద్రావిడ వాదాన్ని, శైవం-వైష్ణవం పేరిట దేవుళ్లకే వర్గ విభజన ఆపాదిస్తూ చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి.రాముడు ధనికుల దేవుడు-శివుడు పేదల దేవుడు.. ఉత్తరాది వారు ఆర్యులు, దేవుడిగా రాముడిని కొలిస్తే.. దక్షిణాది వారమైన మేము ద్రావిడులం, శివుడిని ఆరాధిస్తాం.. బీజేపీ రాముడిని హైజాక్ చేసింది అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపాయి. ఒక రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి, హిందూ దైవ కుటుంబంలో అత్యంత ప్రధానమైన శ్రీరాముడు, పరమశివుడి మధ్య పేద, ధనిక అంతరాలను సృష్టించడం విపరీతమైన విమర్శలకు దారితీసింది. ప్రాంతీయంగా ద్రావిడ వాదాన్ని ఎత్తుకుంటూనే, దైవ భావనకు కూడా వర్గ పోరాటం రంగు పులమడం కాంగ్రెస్ అనుసరిస్తున్న నూతన రాజకీయ విభజన వ్యూహానికి నిదర్శనమని భావిస్తున్నారు.హిందూ సమాజంలో చారిత్రకంగా అనేక సంప్రదాయాలు ఉన్నప్పటికీ, రాముడు, శివుడు అనే వ్యత్యాసాలు లేకుండా హరిహరులు గా కలిసి ఆరాధించే సంస్కృతి భారత్‌లో ఉంది. ముఖ్యంగా తెలంగాణలోనే భద్రాచలం శ్రీరాముడిని దక్షిణ అయోధ్య గా, వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దక్షిణ కాశీ గా సమానంగా పూజిస్తారు. ఇటువంటి పుణ్యక్షేత్రాలు ఉన్న ప్రాంతానికి చెందిన నేతలే.. రాజకీయ ప్రయోజనాల కోసం దేవుళ్లను ఉత్తర-దక్షిణ భాగాలుగా, ధనిక-పేద వర్గాలుగా విభజించడం వెనుక క్షేత్రస్థాయిలో రాజకీయ లబ్ధి పొందాలనే ఆరాటం స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా హిందూ సంప్రదాయాలను విభజించడం ద్వారా బీజేపీ ఏకీకృత హిందూ ఓటు బ్యాంకును దెబ్బతీయవచ్చని అంచనా వేస్తోంది.వ్యూహాత్మకంగా కాంగ్రెస్ వేస్తున్న ఈ అడుగులు ఆ పార్టీకే రివర్స్ అయ్యే ప్రమాదం కనిపిస్తోంది. ఇటువంటి భక్తి, విశ్వాసాల కేంద్రంగా జరిగే విభజన రాజకీయాలు ఆఖరికి బీజేపీకే రాజకీయంగా అత్యధిక ప్రయోజనాన్ని చేకూరుస్తాయి. హిందూ దేవుళ్లను రాజకీయాల్లోకి లాగి, వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ద్వారా మెజారిటీ ఓటర్లలో కాంగ్రెస్‌పై ప్రతికూల భావన ఏర్పడేలా చేయడం బీజేపీకి చాలా సులభమవుతుంది. ఈ వ్యాఖ్యలను అస్త్రంగా చేసుకుని కాంగ్రెస్ హిందూ వ్యతిరేక సిద్ధాంతాన్ని, నకిలీ సెక్యులరిజాన్ని పాటిస్తోంది అని బీజేపీ విస్తృతంగా ప్రచారం చేయడానికి అవకాశం లభిస్తుంది. హిందూత్వను నేరుగా ఎదుర్కోలేక, దానిని ముక్కలు చేసేందుకు శివుడు లబ రాముడు, ఉత్తరాది లబ దక్షిణాది సమీకరణాలు తేవడం వల్ల పొలరైజేషన్ జరుగుతుంది. ఇది కాంగ్రెస్‌కు ఉన్న లౌకిక లేదా తటస్థ ఓటర్లను కూడా దూరం చేసే ప్రమాదం ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తన ప్రాచీన ధార్మిక క్షేత్రాల పునర్నిర్మాణం ద్వారా ఇప్పటికే ఉత్తర-దక్షిణ తేడా లేకుండా విశ్వాసులలో స్థానం సంపాదించుకుంది. కాబట్టి దేవుళ్లను విభజించే యత్నం సాధారణ భక్తుల్లో ఆగ్రహాన్ని కలిగించి, ఓట్ల రూపంలో బీజేపీ వైపే దారితీస్తుందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ హిందూత్వ సిద్ధాంతానికి విరుగుడుగా తెస్తున్న ఈ విభజన కౌంటర్ వ్యూహం సెల్ఫ్ గోల్ అయ్యే అవకాశాలే ఎక్కువ. విశ్వాసాలను రాజకీయం చేసి, దేవుళ్లకు వర్గ భేదాలు ఆపాదించడం ద్వారా కాంగ్రెస్ సాధించేదనకంటే కోల్పోయేదే ఎక్కువని తెలంగాణ రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. భావజాల పరంగా స్పష్టమైన ప్రత్యామ్నాయాన్ని ప్రజల ముందు ఉంచకుండా, ఇటువంటి సున్నితమైన అంశాలను కెలికితే అది బీజేపీ నేతృత్వంలోని పొలరైజేషన్ వ్యూహానికి మరింత నెయ్యి పోసినట్లే అవుతుందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.

భారత్ దెబ్బ... అగ్రరాజ్యం అబ్బ...



న్యూఢిల్లీ, : అంతరిక్షంలోనే ఉపగ్రహాలను కూల్చివేసే క్షిపణి టెక్నాలజీ కలిగిన ప్రపంచంలోని నాలుగు దేశాల్లో భారత్ ఒకటి. భారత్ 2019లో అమెరికా, చైనా, రష్యాల సరసన చేరింది. అయితే, మార్చి 2019లో చేపట్టిన ఈ ప్రయోగం అగ్రరాజ్యం అమెరికాను కలవరానికి గురిచేసింది అని ఆ దేశ మాజీ నిఘా అధికారి తాజాగా వెల్లడించారు. ఆయన ఓ పాడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. భారత్ చేపట్టిన యాంటి శాటిలైట్ మిసైల్ పరీక్ష సమయంలో ఆందోళన చెందినట్టు తెలిపారు.పోఖ్రాన్-2 అణు పరీక్షలతో అమెరికాతో ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసిన భారత్.. అణుశక్తిలో తాము ఏమాత్రం తీసిపోమని నిరూపించింది. ఇది జరిగిన దాదాపు 28 ఏళ్ల తర్వాత అగ్రరాజ్యానికి భారత్ అలాంటి సర్‌ప్రైజ్ ఇచ్చింది. మార్చి 27, 2019 భారత్ చేపట్టిన 'మిషన్ శక్తి' (యాంటీ శాటిలైట్ క్షిపణి ప్రయోగం అమెరికా నిఘా వర్గాలను తీవ్రగ్ఫ్రాంతికి గురిచేసింది. దీనికి సంబంధించిన వివరాలను అమెరికా వాయుసేన మాజీ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ డేవిడ్ గ్రుష్ తాజాగా ప్రముఖ పాడ్‌కాస్టర్ జో రోగన్ ఇంటర్వ్యూలో వెల్లడించారు. అప్పట్లో నేషనల్ రీకాన్సార్చ్ ఆఫీస్ ఆపరేషన్స్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న గ్రుష్.. ఆ సమయంలో జరిగిన సంఘటనలను గుర్తు చేసుకున్నారు."ఇది ఒక విచిత్రం... 2019లో ఎవరూ ఊహించని విధంగా భారత్ నిర్వహించిన క్షిపణి పరీక్ష వారి ఉపగ్రహాలలో ఒకదానిని తాకింది.. ఈ విషయం గురించి వారు మాకు ముందు తెలియజేయలేదు" అని ఆయన అన్నారు. ఒడిశా తీరంలో భారత్ క్షిపణి పరీక్షకు సంబంధించి నోటీసు జారీ చేసినప్పటికీ.. అది ఉపగ్రహాన్ని పేల్చివేసే 'యాయ' క్షిపణి అని అమెరికా ఊహించలేకపోయింది. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగించే వరకు దీనిపై ఎవరికీ అవగాహన లేదు.ఈ ప్రయోగం వల్ల ఏర్పడిన అంతరిక్ష వ్యర్థాల నుంచి తమ నిఘా ఉపగ్రహాలకు ప్రమాదం పొంచి ఉందేమోనని ఎన్ఆర్వో అధికారులు తీవ్ర ఆందోళన చెందారని ఆయన అన్నారు. వెంటనే వ్యర్థాల విస్తరణను లెక్కించి, అమెరికా ఉపగ్రహాల మార్గాన్ని మార్చాల్సిన అవసరం ఉందో లేదో చూడాలని విశ్లేషకులను ఆదేశించినట్లు గ్రుష్ తెలిపారు.ప్రయోగంలో భాగంగా భారత్ తన ఉపగ్రహం 'మైక్రోశాట్-ఆర్' ను నింగిలోనే విజయవంతంగా కూల్చివేసింది. దీంతో అంతరిక్షంలోనే ఉపగ్రహాలను ధ్వంసం చేసే వ్యూహాత్మక సామర్థ్యం కలిగిన అమెరికా, రష్యా, చైనాల సరసన భారత్ చేరింది. ఈ ప్రయోగం తక్కువ భూకక్ష్యలో జరిగిందని, ఏర్పడిన వ్యర్థాలు కొన్ని వారాల్లోనే నశిస్తాయని, అంతరిక్షంలో ఆయుధాల పోటీలో పాల్గొనే ఉద్దేశం భారత్‌కు లేదని విదేశాంగ శాఖ అప్పట్లోనే స్పష్టం చేసింది.భారత్ క్షిపణి ప్రయోగంపై నిఘా పెట్టేందుకు డియెగో గార్సియా బేస్ నుంచి అమెరికా వైమానిక దళ విమానం బంగాళాఖాతం మీదుగా వచ్చిందని 'ఎయిర్‌క్రాఫ్ట్ స్పాట్స్' నివేదించింది. అయితే తమ ఆస్తులేవీ భారత్‌పై గూఢచర్యం చేయలేదని అమెరికా రక్షణ శాఖ అప్పట్లో ప్రకటించినప్పటికీ.. గ్రుష్ చెప్పిన విషయాలను బట్టి ఈ ప్రయోగం అమెరికాకు పూర్తిగా ఊహించని షాక్ అని స్పష్టం చేస్తున్నాయి.

వారసులొస్తున్నారు...!



విజయవాడ, : ఏపీలో స్థానిక సమరానికి రంగం సిద్ధమవుతున్న వేళ రాజకీయ పార్టీల్లో కొత్త సమీకరణాలు మొదలైనట్లు కనిపిస్తోంది. అక్టోబరులో కొత్త ఓటర్ల జాబితా విడుదల కానున్న నేపథ్యంలో అంతకంటే ముందే స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, మండల, జిల్లా పరిషత్‌లు, గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించే దిశగా ఏర్పాట్లు సాగుతున్నాయనే ప్రచారం నేపథ్యంలో పార్టీల్లో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలైంది ఈసారి స్థానిక ఎన్నికలను అధికార కూటమితో పాటు వైసీపీ కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకునే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.దీంతో బలమైన అభ్యర్థుల కోసం అన్వేషణ జరుగుతోంది. అయితే ఈసారి మరో ఆసక్తికరమైన అంశం తెరపైకి వస్తోంది. సీనియర్ నేతలు తమ స్థానంలో కుటుంబ సభ్యులను రాజకీయాల్లోకి తీసుకురావడానికి స్థానిక ఎన్నికలను అనుకూల వేదికగా చూస్తున్నట్లు తెలుస్తోంది.ముఖ్యంగా మేయర్, మున్సిపల్ చైర్మన్, జడ్పీ చైర్మన్ వంటి కీలక పదవులకు తమ కుమారులు, కుమార్తెలను పోటీ చేయించాలనే ఆలోచనలో పలువురు నేతలు ఉన్నట్లు సమాచారం. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో టికెట్ ఇవ్వడం కష్టమైన పరిస్థితుల్లో స్థానిక ఎన్నికలు వారసులకు రాజకీయ అరంగేట్రం చేయించే అవకాశాన్ని కల్పిస్తున్నాయని నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. పైగా ఎన్నికల్లో ఆర్థికంగా, రాజకీయంగా పూర్తి స్థాయిలో సహకరించగల వ్యక్తిని బరిలోకి దించాలనే ఉద్దేశంతో కుటుంబ సభ్యుల వైపు మొగ్గు చూపుతున్నారని ప్రచారం జరుగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ పలువురు సీనియర్ నాయకులు తమ వారసులకు టికెట్లు ఇప్పించేందుకు ప్రయత్నించారు. టీడీపీ , వైసీపీ రెండింటిలోనూ ఇలాంటి ఆశలు ఉన్నప్పటికీ, ఎన్నికల సమీకరణాలు, గెలుపు అవకాశాలను దృష్టిలో పెట్టుకునిఅన్ని చోట్లా వారసులకు అవకాశం ఇవ్వలేదు. అయినప్పటికీ యనమల రామకృష్ణుడు కుమార్తె దివ్య, టీజీ వెంకటేశ్ కుమారుడు భరత్, పేర్ని నాని కుమారుడు కిట్టూ, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు మోహిత్ వంటి వారికి రాజకీయ అవకాశం లభించింది.అదే సమయంలో పలువురు సీనియర్ నేతల వారసులకు మాత్రం గత ఎన్నికల్లో టికెట్లు దక్కలేదు. దీంతో ఇప్పుడు స్థానిక ఎన్నికలపై వారు ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మేయర్, జడ్పీ చైర్మన్ వంటి పదవులు రాజకీయంగా మంచి గుర్తింపు ఇవ్వడంతో పాటు భవిష్యత్తులో పెద్ద పదవులకు వెళ్లేందుకు బలమైన పునాది అవుతాయని భావిస్తున్నారు.ఈ విషయంలో వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ఇప్పటికే ముందడుగు వేశారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తన కుమార్తె అనూషను విజయనగరం జడ్పీ అభ్యర్థిగా ప్రకటించడం ద్వారా వారసత్వ రాజకీయాలకు స్థానిక ఎన్నికలే తదుపరి వేదిక అన్న సంకేతం ఇచ్చారని కొందరు భావిస్తున్నారు. దీంతో ఇతర జిల్లాల్లోని సీనియర్ నాయకులు కూడా తమ కుటుంబ సభ్యుల రాజకీయ భవిష్యత్తుపై చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఎన్నికల షెడ్యూల్ స్పష్టమైన తర్వాత ఈ వారసుల జాబితా మరింత పెరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

ఖైరతాబాద్ బరిలో కవిత పార్టీ!



హైదరాబాద్, : ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ వైపు అడుగులు వేసి ఎంపీగా పోటీ చేయడంతో ముంచుకొచ్చిన ఖైరతాబాద్ అసెంబ్లీ ఉపఎన్నిక తెలంగాణ రాజకీయాల్లో ఊహించని మలుపులు తిరుగుతోంది. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి, తెలంగాణ రక్షణ సేన పేరుతో కొత్త రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన కల్వకుంట్ల కవిత.. ఈ ఉపఎన్నిక బరిలో తమ పార్టీ అభ్యర్థిని దించుతామని ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ ఆవిర్భావం తర్వాత ఎదుర్కొంటున్న తొలి ఎన్నిక కావడంతో, ఖైరతాబాద్ పోరు తెలంగాణ రక్షణ సేనకు తమ ఉనికిని, క్షేత్రస్థాయి ప్రాభవాన్ని చాటుకునే ప్రతిష్టాత్మక పరీక్షగా మారనుంది.ఈ ఎన్నికల్లో కవిత నేతృత్వంలోని పార్టీకి ప్రధాన లక్ష్యం తక్షణమే సీటును కైవసం చేసుకోవడం కాకపోవచ్చు. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల త్రిముఖ పోటీ మధ్య తమకంటూ ఒక ప్రత్యేకమైన ఓటు బ్యాంకు, సిద్ధాంతపరమైన స్థానం ఉందని నిరూపించుకోవడమే ఆమె అసలైన పొలిటికల్ ఎజెండాగా కనిపిస్తోంది. బిఆర్ఎస్ నుంచి సస్పెన్షన్, జైలు జీవితం తర్వాత "సామాజిక తెలంగాణ" నినాదంతో ప్రజాక్షేత్రంలోకి వచ్చిన కవితకు.. హైదరాబాద్ నడిబొడ్డున జరిగే ఈ బైపోల్ ఒక లిట్మస్ టెస్ట్ లాంటిది. ప్రధాన పార్టీలకు గట్టి పోటీ ఇస్తూ ఓట్లను రాబట్టగలిగితే, రాబోయే స్థానిక సంస్థలు, అసెంబ్లీ ఎన్నికలకు టీఆర్ఎస్‌ను ఒక ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టే అవకాశం దక్కుతుంది.ఖైరతాబాద్ నియోజకవర్గ భౌగోళిక, సామాజిక సమీకరణాలు పరిశీలిస్తే ఇక్కడ పోటీ అత్యంత విలక్షణంగా ఉంటుంది. బస్తీల్లో ఉండే శ్రామిక వర్గాలు, కాలనీల్లోని మధ్యతరగతి ప్రజలు, హైటెక్ ఉద్యోగులు, ఐటీ ఆధారిత వ్యాపారవేత్తలు, విద్యావంతులు పెద్ద సంఖ్యలో ఇక్కడ నివసిస్తున్నారు. స్థానికంగా మంచి పట్టుండి, ప్రజాదరణ పొందిన బలమైన అభ్యర్థిని బరిలోకి దించగలిగితే తెలంగాణ రక్షణ సేన ప్రధాన పార్టీల గెలుపోటములను ప్రభావితం చేసే కింగ్ మేకర్ గా మారే ప్రభావం చూపుతుంది. ఈ ఉపఎన్నికలో కవితకు అతిపెద్ద ప్లస్ పాయింట్ మహిళా ఓటర్లు. గతంలో తెలంగాణ జాగృతి ద్వారా బతుకమ్మ సంస్కృతిని విశ్వవ్యాప్తం చేయడం, మహిళా సాధికారత అంశాలపై పోరాడటం వల్ల తెలంగాణ సెంటిమెంట్‌తో పాటు మహిళల్లో ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఖైరతాబాద్ వంటి అర్బన్ నియోజకవర్గంలో మహిళా ఓటర్ల శాతం అధికంగా ఉండటం వల్ల.. ధరల పెరుగుదల, ఉచిత బస్సు ప్రయాణాల అమలు తీరు, మహిళా భద్రత, స్థానిక సమస్యలపై ఆమె చేసే ప్రచారం మహిళల ఓట్లను ఆకర్షించే అవకాశం ఉంది. ఇది అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌ల సాంప్రదాయ మహిళా ఓటు బ్యాంకుకు గండికొట్టడం ఖాయంగా కనిపిస్తోంది.దానం నాగేందర్ పార్టీ మార్పు , రాజ్యాంగబద్ధమైన పదవుల దుర్వినియోగంపై కవిత తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఒక గుర్తుపై గెలిచి మరొక పార్టీకి వెళ్లడం ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమే అని ప్రజల్లోకి తీసుకెళ్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, బీఆర్ఎస్ అంతర్గత ఒప్పందాలను ఒకేసారి ఎండగట్టే వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. రాజధాని నగరంలోని విద్యావంతులు, తటస్థ ఓటర్లు ప్రజాస్వామ్య సూత్రాలకు ప్రాధాన్యమిస్తే.. ఈ రాజకీయం కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండింటికీ తలనొప్పిగా మారనుంది. ఖైరతాబాద్ ఉపఎన్నిక ఫలితాల సరళిని తలకిందులు చేసే శక్తి తెలంగాణ రక్షణ సేనకు ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గెలుపు ఓటముల కంటే కూడా, తాము సాధించే ఓట్ల శాతమే భవిష్యత్తులో తెలంగాణ రాజకీయాల్లో కవిత ఎంతవరకు ప్రభావం చూపగలరనే దానికి ప్రామాణికంగా నిలుస్తుంది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు సైతం కవిత అభ్యర్థిత్వం , వ్యూహాలను తేలిగ్గా తీసుకోలేక, తమ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు కొత్త సమీకరణాలను తెరపైకి తెచ్చే పరిస్థితి ఏర్పడింది.

కూటమిలో మైక్రో మేనేజ్‌మెంట్

ఏలూరు, : నరసాపురం నియోజకవర్గంలో నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థానిక జనసేన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పనితీరుపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేయడం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీసింది. నియోజకవర్గానికి చెందిన 25 కేపీఐ సూచీల్లో 23 మైనస్ ఉన్నాయని సభాముఖంగా స్పష్టం చేస్తూ, నోడల్ అధికారిని మార్చాలని కలెక్టర్‌ను ఆదేశించడం, అధికారులకు గట్టిగా క్లాస్ తీసుకోవడం కలకలం రేపింది. పాలనా సంస్కరణలు, పనితీరు ఆధారిత నాయకత్వంపై చంద్రబాబుకు ఉన్న పట్టుకు ఇది నిదర్శనమే అయినా, మిత్రపక్ష ఎమ్మెల్యేను ప్రజల ముందే అలా నిలదీయడం కూటమి ధర్మానికి విఘాతం కలిగిస్తుందా అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. తెలుగుదేశం పార్టీ అధినేతగా సొంత పార్టీ ఎమ్మెల్యేలను, మంత్రులను చంద్రబాబు వేదికలపై లేదా సమీక్షా సమావేశాల్లో హెచ్చరించడం దశాబ్దాలుగా వస్తున్న శైలి. టీడీపీ ప్రజాప్రతినిధులు ఆ వ్యాఖ్యలను పార్టీ పెద్ద ఇచ్చే హెచ్చరికగా పరిగణిస్తారు. కానీ, కూటమి భాగస్వామి అయిన జనసేన పార్టీ ప్రజాప్రతినిధి విషయంలో అదే వ్యూహాన్ని వర్తింపజేయడం పొలిటికల్ ప్రోటోకాల్‌ను ఉల్లంఘించడమేనని భావిస్తున్నారు. జనసేన ఎమ్మెల్యేలు నేరుగా పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేస్తుండటంతో, వారి పనితీరుపై చర్యలు లేదా హెచ్చరికలు ఉంటే అంతర్గత సమన్వయ కమిటీల ద్వారా లేదా పవన్ కళ్యాణ్ ద్వారా ఇప్పించడమే సరైన పద్ధతిగా చెబుతున్నారు. ఈ బహిరంగ వ్యాఖ్యల పట్ల జనసేన కేడర్, జనసైనికులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తమ ఎమ్మెల్యేకు పనితీరు సరిగా లేకపోతే సరిదిద్దే బాధ్యత తమ అధినేత పవన్ కళ్యాణ్‌ది అని, మైకుల ముందుకు వచ్చి ఒక నియోజకవర్గ ప్రజాప్రతినిధి ఇమేజ్‌ను ప్రజల ముందు తగ్గించడం వల్ల రాబోయే రోజుల్లో గ్రౌండ్ లెవెల్‌లో కేడర్ మధ్య వైషమ్యాలు పెరుగుతాయని వారు ఆందోళన చెందుతున్నారు. మిత్రపక్ష నాయకుడి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా పబ్లిక్ వేదికలపై మాట్లాడటం వల్ల క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన శ్రేణుల మధ్య ఉండాల్సిన ఐక్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇది రాబోయే రోజుల్లో మరింత పెద్ద రాజకీయ వివాదానికి ఆజ్యం పోసే అవకాశముంది. రేపు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏదైనా ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు, పాలనాపరమైన లోపాలున్న ఏదేని టీడీపీ ఎమ్మెల్యేను లేదా టీడీపీ మంత్రుల నియోజకవర్గాలను ఉద్దేశించి ఇదే తరహాలో వ్యాఖ్యలు చేస్తే పరిణామాలు ఎలా ఉంటాయనే ప్రశ్న వస్తోంది. పవన్ కళ్యాణ్ కూడా టీడీపీ ప్రజాప్రతినిధులపై బహిరంగంగా విమర్శలు గుప్పిస్తే, అది పొత్తు ధర్మానికి ముగింపు పలికి రెండు పార్టీల మధ్య పరస్పర దాడులకు దారితీస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డేటా-డ్రివెన్ గవర్నెన్స్‌కు, రిపోర్ట్ కార్డులకు అత్యంత ప్రాధాన్యమిస్తారు. పాలనలో సీనియారిటీ, పొత్తులు చూడకుండా పనితీరునే ప్రామాణికంగా తీసుకుంటారనే సందేశాన్ని ప్రజల్లోకి పంపాలనేది ఆయన ఆలోచన కావచ్చు. రాష్ట్రాభివృద్ధికి కూటమి స్థిరత్వం ఎంత ముఖ్యమో గ్రహించిన క్రమంలో, వ్యూహాత్మకంగా మైక్రో మేనేజ్‌మెంట్ వ్యాఖ్యలను అంతర్గత సమావేశాలకే పరిమితం చేయకపోవడం చంద్రబాబు చేసిన ఒక చిన్న రాజకీయ అంచనా పొరపాటేనని నిపుణులు భావిస్తున్నారు. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించాలంటే రిపోర్ట్ కార్డులను అమలు చేయడం ఎంత ముఖ్యమో, మిత్రపక్షాల ఆత్మగౌరవాన్ని కాపాడటం కూడా అంతే ముఖ్యమన్న భావన వ్యక్తమవుతోంది.

ఈ వాటర్ ఆరోగ్యానికి అమృతం!



భారతీయ వంటగదిలో మెంతులకు ప్రత్యేక స్థానం ఉంది. అయితే వీటిని ఒక పద్ధతి ప్రకారం తీసుకుంటే అది ఖరీదైన మందుల కంటే బాగా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారిలో రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడానికి ఇది అద్భుతంగా పనిచేస్తుందని అంటున్నారు. మన వంటింట్లో సులభంగా దొరికే మెంతులలో అద్భుతమైన ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయి.

మెంతులు కేవలం పోపు దినుసులే కాకుండా, ఆయుర్వేదంలో గొప్ప ఔషధంగా పరిగణించబడతాయి. మెంతులను నేరుగా తీసుకోవడం కంటే, నానబెట్టి తీసుకోవడం వల్ల వాటిలోని పోషకాలు శరీరానికి మరింత సమర్థవంతంగా అందుతాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మెంతులలో ఉండే గెలాక్టోమన్నన్ అనే మూలకం రక్తంలో చక్కెర శోషణను తగ్గిస్తుంది. ఇది ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచి మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు చేస్తుంది. మెంతులలో పీచు పదార్థం అధికంగా ఉంటుంది. నానబెట్టిన మెంతులు తీసుకోవడం వల్ల మలబద్ధకం, ఎసిడిటీ వంటి సమస్యలు తగ్గి జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. ఉదయాన్నే మెంతులు తీసుకోవడం వల్ల కడుపు నిండినట్లు అనిపిస్తుంది. దీనివల్ల అతిగా తినడం తగ్గి, బరువు తగ్గడానికి దోహదపడుతుంది. మెంతులలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ముఖంపై ముడతలను తగ్గిస్తాయి. జుట్టు రాలడం తగ్గి, కుదుళ్లు బలంగా మారడానికి ఇవి సహాయపడతాయి. శరీరంలోని ఎల్‌డీఎల్ లేదా చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో మెంతులు కీలక పాత్ర పోషిస్తాయి, తద్వారా గుండె జబ్బుల ముప్పు తగ్గుతుంది. ఎలా తీసుకోవాలి?: ఒక స్పూన్ మెంతులను రాత్రిపూట ఒక గ్లాసు నీటిలో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం పరగడుపున ఆ నీటిని తాగి, నానబెట్టిన మెంతులను నమిలి తినాలి. మెంతులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసినప్పటికీ, గర్భిణీ స్త్రీలు లేదా ఏదైనా దీర్ఘకాలిక వ్యాధుల కోసం మందులు వాడుతున్న వారు వైద్యుని సలహా మేరకు మాత్రమే వీటిని తీసుకోవడం మంచిది. సహజమైన పద్ధతిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మెంతులు ఒక చౌకైన, శక్తివంతమైన మార్గం.

జామ ఆకులతో డయాబెటీస్‌కు చెక్!



పంటి నొప్పి, చిగుళ్ల వాపు, నోటి దుర్వాసన.. ఈ సమస్యలకు ఖరీదైన మౌత్ వాష్‌లే పరిష్కారం అనుకుంటున్నారా..? అయితే మీరు పొరబడినట్లే.. మన పెరట్లోనే దొరికే జామ ఆకులతో వీటన్నింటికీ చెక్ పెట్టవచ్చు. కేవలం నోటి ఆరోగ్యమే కాదు, డయాబెటిస్ నుంచి చర్మ సౌందర్యం వరకు జామ ఆకులు చేసే మేలు అంతా ఇంతా కాదు. మన పెరట్లో కనిపించే జామ చెట్టు కేవలం రుచికరమైన పండ్లనే కాదు, అమూల్యమైన ఔషధ గుణాలున్న ఆకులను కూడా అందిస్తుంది. ఖరీదైన మందులు, మౌత్ వాష్‌లకు బదులుగా రోజుకు రెండు జామ ఆకులను నమలడం వల్ల నోటి ఆరోగ్యం నుండి డయాబెటిస్ నియంత్రణ వరకు ఎన్నో లాభాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నోటి దుర్వాసన, చిగుళ్ల వాపు, పంటి నొప్పితో బాధపడేవారికి జామ ఆకులు ఒక వరం. వీటిలోని యాంటీ బాక్టీరియల్ గుణాలు నోటిలోని బ్యాక్టీరియాను చంపేస్తాయి. చిగుళ్ల నుండి రక్తం కారడం, వాపు ఉన్నప్పుడు లేత జామ ఆకులను నమలడం వల్ల తక్షణ ఉపశమనం లభిస్తుంది. జామ ఆకులను నమలడం వల్ల వచ్చే రసం మీ జీర్ణవ్యవస్థను శుద్ధి చేస్తుంది. ఇది గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడమే కాకుండా, శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపుతుంది. శాస్త్రీయ పరిశోధనల ప్రకారం.. జామ ఆకుల సారం రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నిరోధిస్తుంది. ముఖ్యంగా భోజనం తర్వాత గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి ఇది సహాయపడుతుంది. కొవ్వు నిరోధకం: కార్బోహైడ్రేట్లు చక్కెరగా మారి శరీరంలో కొవ్వుగా పేరుకుపోకుండా జామ ఆకులు అడ్డుకుంటాయి. ఇది బరువు తగ్గాలనుకునే వారికి గొప్ప చిట్కా. వీటిలోని విటమిన్-సి, యాంటీఆక్సిడెంట్లు చర్మంపై ముడతలను తగ్గించి, సహజమైన మెరుపును అందిస్తాయి. రోజుకు 2 నుండి 3 లేత జామ ఆకులను శుభ్రంగా కడిగి నమలడం సరిపోతుంది. అయితే గర్భిణీ స్త్రీలు లేదా ఇతర తీవ్రమైన అనారోగ్య సమస్యలకు మందులు వాడుతున్న వారు, వీటిని వాడే ముందు ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించాలి. అతి తక్కువ ఖర్చుతో, సహజసిద్ధంగా మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రోజువారీ అలవాట్లలో జామ ఆకులను చేర్చుకోవడం ఒక ఉత్తమ మార్గం.

అరటిపండు, నారింజ: ఏది తింటే ఆరోగ్యానికి మంచిది..?



చాలామంది ఉదయం నిద్రలేవగానే తక్షణ శక్తి కోసం ఏదో ఒక పండు తింటుంటారు. అయితే అల్పాహారంలో అరటిపండు తీసుకోవాలా లేక నారింజ పండు తీసుకోవాలా అనే సందేహం చాలామందిలో ఉంటుంది. ఈ రెండు పండ్లు ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ, వీటిని ఎప్పుడు, ఎలా తినాలో తెలిస్తేనే పూర్తి ప్రయోజనాలు అందుతాయి. తక్షణ శక్తికి అరటిపండు: అరటిపండులో కార్బోహైడ్రేట్లు, సహజ చక్కెరలు పుష్కలంగా ఉంటాయి.

ఇవి శరీరానికి తక్షణమే గ్లూకోజ్‌ను అందించి, రోజంతా ఉత్సాహంగా ఉండటానికి సహాయపడతాయి. ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. జీర్ణక్రియ: అరటిపండులోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఖాళీ కడుపుతో కేవలం అరటిపండును మాత్రమే తింటే కొంతమందిలో కడుపు ఉబ్బరం రావచ్చు. అందుకే వీటిని నట్స్ లేదా ఇతర ఆహారాలతో కలిపి తీసుకోవడం ఉత్తమం.

బ్లాక్ కాఫీతో కేలరీలు మంచులా కరిగిపోవాలా?





నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత పెరిగింది. బరువు తగ్గడం కోసం డైట్ చేసేవారు, జిమ్‌కు వెళ్లేవారు ఎక్కువగా 'గ్రీన్ టీ' లేదా 'బ్లాక్ కాఫీ'ని ఆశ్రయిస్తుంటారు.

ఈ రెండూ కూడా తక్కువ కేలరీలు కలిగి ఉండి, శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తాయి. గ్రీన్ టీలోని యాంటీఆక్సిడెంట్లు ఆరోగ్యానికి రక్షణగా నిలిస్తే, బ్లాక్ కాఫీలోని కెఫీన్ తక్షణ శక్తిని అందిస్తుంది. ఒకటి పొట్ట చుట్టూ ఉన్న కొవ్వును నిదానంగా కరిగిస్తే, మరొకటి వ్యాయామం చేసే సమయంలో మీ శారీరక సామర్థ్యాన్ని పెంచుతుంది. ముఖ్య పదార్థం: ఇందులో ఇజిఅజి అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది వ్యాయామం చేసేటప్పుడు కొవ్వు కణాలను విచ్ఛిన్నం చేయడానికి సహాయపడుతుంది. కెఫీన్: ఇందులో కెఫీన్ తక్కువగా ఉండటం వల్ల గుండెపై ఒత్తిడి పడదు. ఎసిడిటీ సమస్య ఉన్నవారికి ఇది ఉత్తమ ఎంపిక. ప్రయోజనం: ఇది నిదానంగా కానీ, దీర్ఘకాలికంగా బరువు తగ్గడానికి మరియు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి తోడ్పడుతుంది.

2. బ్లాక్ కాఫీ: ముఖ్య పదార్థం: ఇందులో కెఫీన్ అధికంగా ఉంటుంది. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రేరేపించి, మెటబాలిజంను 3-11% వరకు వేగవంతం చేస్తుంది. శక్తి ప్రదాత:

వ్యాయామానికి ముందు బ్లాక్ కాఫీ తాగడం వల్ల శక్తి స్థాయిలు పెరిగి, ఎక్కువ సేపు వర్కౌట్ చేసే సామర్థ్యం వస్తుంది.

బాలీవుడ్‌కి ఎంట్రీ ఇస్తున్న అడివి శేష్!



కంటెంట్‌కు ప్రాధాన్యం ఉన్న కథలను ఎంచుకుంటూ టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపును దక్కించుకున్న హీరో అడివి శేష్. ఇటీవల 'డెకాయిట్' చిత్రంలో ప్రేక్షకులను అలరించారు. ప్రస్తుతం 'గూఢచారి-2' మూవీ పనుల్లో ఫుల్ బిజీగా గడుపుతున్నారు. ఈ చిత్రం ఘన విజయం సాధించిన 'గూఢచారి'కి సీక్వెల్‌గా రాబోతుండటం విశేషం. వినయ్ కుమార్ సిరిగినీడి దర్శకత్వంలో రాబోతున్న ఈ పాన్ ఇండియా చిత్రంలో అడివి శేష్ సరసన వామికా గబ్బి హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఇమ్రాన్ హష్మీ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా, అడివి శేష్‌కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అందుతున్న సమాచారం ప్రకారం.. అడివి శేష్ తెలుగులోనే కాకుండా హిందీ సినిమా ఇండస్ట్రీలో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుబోతున్నారట. ఇందులో భాగంగానే ఆయన ఒక భారీ యాక్షన్ డ్రామా సినిమా చేయడానికి ఒప్పుకున్నట్లు టాక్.

ప్రస్తుతం ఈ భారీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు అత్యంత వేగంగా సాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ యాక్షన్ డ్రామా అక్టోబర్ నెలలోనే సెట్స్‌పైకి వెళ్లనుందని టాక్. దీనిపై ఇంకా అధికారికంగా ప్రకటన రానప్పటికీ, సినిమాకు సంబంధించిన చర్చలు గట్టిగా జరుగుతున్నాయని సమాచారం. అయితే ఈ సినిమా టైటిల్, దీనిని తెరకెక్కించబోయే దర్శకుడి పేరు, అలాగే నిర్మాణ సంస్థ వంటి విషయాలను చిత్ర యూనిట్ చాలా సీక్రెట్‌గా ఉంచింది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటనను భారీ ఎత్తున విడుదల చేసేందుకు మూవీ మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

థ్రిల్ చేసే 'మిస్సింగ్ మేఘన'



ఫస్ట్ కాపి మూవీస్, కేడిడకో బ్యానర్ పై నిర్మాత పంచుమర్తి నరేష్ బాబు నిర్మిస్తున్న సినిమా 'మిస్సింగ్ మేఘన'. వాచస్పతి దర్శకుడు. రామ్ కార్తీక్, అమ్ము అభిరామి, వైదిక సెంజాలియా, అంకిత్ కొయ్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకి సంబంధించిన ఫస్ట్ లుక్, టైటిల్ రివీలింగ్ పోస్టర్ లాంచ్ డైరెక్టర్ వి.వి.వినాయక్ చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో మూవీ టీం తో పాటు నిర్మాత బెక్కం వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వి.వి.వినాయక్ మాట్లాడుతూ, 'ఈ సినిమాతో హీరో రామ్ కార్తీక్, దర్శకుడు వాచస్పతికి మంచి పేరు రావాలి. అలాగే ధృవన్ మ్యూజికల్ ఆల్ రౌండర్. పాటలు రాస్తాడు, మ్యూజిక్ చేస్తాడు. అతడికి ఈ సినిమాతో మంచి పేరు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని అన్నారు. 'వి.వి.వినాయక్ ది గోల్డెన్ హ్యాండ్. ఆయన మా సినిమా టైటిల్ రివీలింగ్ పోస్టర్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా ఒక సస్పెన్స్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్. ప్రేక్షకులు నచ్చే అన్ని అంశాలు ఈ సినిమాలో ఉంటాయి. అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు ఈ సినిమాని తీసుకొస్తున్నాం. ప్రేక్షకులు ఈ సినిమాని ఆదరించి. సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను' అని దర్శకుడు వాచస్పతి చెప్పారు. హీరో రామ్ కార్తీక్ మాట్లాడుతూ,'ఈ సినిమాలో అవకాశం ఇచ్చినందుకు వాచస్పతి, ప్రొడ్యూసర్ నరేష్కి ధన్యవాదాలు.

అలా చేయడం వల్ల బతికిపోయాం



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం 'వారణాసి' షూటింగ్‌లో ఫుల్ బిజీ అయిపోయారు. ఇందులో మహేష్ సరసన ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తుండగా.. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. రాజమౌళి దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ మూవీ వచ్చే ఏడాది థియేటర్స్‌లోకి రాబోతోంది. మహేష్ బాబు షూటింగ్స్ నుంచి కొంచెం ఖాళీ సమయం దొరికినా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండటంతో పాటు, కుటుంబంతో కలిసి సరదాగా గడపడానికి ఇష్టపడతారు. ఇదిలా ఉంటే, తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మహేష్ బాబు మరదలు, మాజీ నటి శిల్పా శిరోద్కర్ తన బావ గురించి ఒక భలే ఆసక్తికరమైన, సరదా విషయాన్ని పంచుకున్నారు. మహేష్ బాబు, నమ్రతలకు పెళ్లయిన కొత్తలో జరిగిన ఒక సంఘటనను శిల్పా గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో మహేష్ బాబుకు మరాఠీ భాష అస్సలు రాదని తామంతా గట్టిగా నమ్మామన్నారు. దీంతో ఇంట్లో కుటుంబానికి సంబంధించిన ఏవైనా వ్యక్తిగత విషయాలు, సీక్రెట్స్ మాట్లాడుకోవాల్సి వచ్చినప్పుడు.. మహేష్ ముందే తామంతా మరాఠీ భాషలో మాట్లాడుకునేవాళ్లమని చెప్పారు. శిల్పా శిరోద్కర్ మాట్లాడుతూ.. "అయనకు ఎలాగూ అర్థం కాదు కదా అనే ధీమాతో నేను, నమ్రత ఎన్నో వ్యక్తిగత విషయాలను ఆయన ముందే మరాఠీలో చర్చించుకునేవాళ్లం. మేము మాట్లాడుకుంటున్నంత సేపు మహేష్ ఏమీ తెలియనట్లు ఎంతో ప్రశాంతంగా, అమాయకంగా వింటూ కూర్చునేవారు. కానీ, కొన్ని సంవత్సరాల తర్వాత ఒకరోజు ఎప్పటిలాగే మేమిద్దరం మరాఠీలో మాట్లాడుకుంటుండగా.. మహేష్ బాబు ఒక్కసారిగా మమ్మల్ని ఆశ్చర్యపరుస్తూ అదే భాషలో స్పందించారు. దాంతో మేము ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాం. అంతవరకు తనకు మరాఠీ వచ్చనే విషయాన్ని దాచిపెట్టి, మా సీక్రెట్స్ అన్నీ వింటూ మహేష్ మమ్మల్ని నమ్మించి మోసం చేశారు. అయితే అదృష్టవశాత్తూ మహేష్ బాబు గురించి ఎలాంటి నెగెటివ్ విషయాలు మేము మాట్లాడుకోలేదు. లేదంటే ఆ తర్వాత ఆయన మమ్మల్ని దారుణంగా ఆటపట్టించేవారు.. అలా చేయకుండా బతికిపోయాం" అని చెప్పుకొచ్చారు.

ధనుష్ చిత్రంలో బాలీవుడ్ స్టార్ బ్యూటీ..?



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, దర్శకుడు పీ.ఎస్. మిత్రన్ కాంబినేషన్‌లో ఓ భారీ పాన్ ఇండియా చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ప్రముఖ దర్శకుడు, నిర్మాత సంజయ్ లీలా భన్సాలీ ఈ చిత్రాన్ని నిర్మించనుండటంతో సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

ఇక తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ క్రేజీ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రంలో ధనుష్‌కు జోడీగా నటించేందుకు బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఖాన్‌తో చిత్ర బృందం చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

భారీ బడ్జెట్‌తో మైథాలజికల్ జంగిల్ అడ్వెంచర్ ఎపిక్‌గా రూపొందనున్న ఈ చిత్రంలో కరీనా కీలక పాత్రలో కనిపించే అవకాశముందని నివేదికలు చెబుతున్నాయి. అయితే ఇప్పటివరకు ఆమె అధికారికంగా ఒప్పందంపై సంతకం చేయలేదని, ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయని సమాచారం. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే తొలిసారిగా ధనుష్-కరీనా కపూర్ జంట వెండితెరపై సందడి చేయనుంది.



Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com